ప్రజాశక్తి
బుధవారం 16 ఏప్రిల్ 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

జలాశయాలు వెలవెల

●సాగర్‌లో 140 టిఎంసిలు, పులిచింతలలో 34.11 టిఎంసిలు మాత్రమే నిల్వ
●వేసవిలో కృష్ణా జలాల వినియోగంపై కొరవడిన ప్రణాళిక

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

ప్రధాన జలాశయాల్లో నీటి నిల్వలు పడిపోతున్నాయి. వేసవి తీవ్రత పెరుగుతుండటంతో జలాశయాల నుంచి చెరువులకు నీటి విడుదల ఇంకా ప్రారంభించలేదు. నాగార్జున సాగర్ జలాశయంలో గరిష్ట నీటి నిల్వ 312.04 టిఎంసీలు కాగా, ప్రస్తుతం 140.49 టిఎంసీలు మాత్రమే నిల్వ ఉన్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. పులిచింతల జలాశయంలో గరిష్ట నిల్వ సామర్ధ్యం 45.77 టిఎంసీలు కాగా, ప్రస్తుతం 34.11 టిఎంసిల నిల్వ మాత్రమే ఉంది. ప్రకాశం బ్యారేజి వద్ద గరిష్ట నీటి నిల్వ 3.07 టిఎంసిలు కాగా, అదే స్థాయిలో నీటి నిల్వ కొనసాగిస్తున్నారు. జలాశయాలకు తాగు, సాగునీటి విడుదల జరగడం లేదు.

పులిచింతల ప్రాజెక్టు

గత ఆరు నెలల వ్యవధిలోనే సాగర్ నుంచి అవసరానికి మించి వాడుకున్నారని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ఎపిపై కృష్ణా యాజమాన్య బోర్డుకు ఫిర్యాదు చేసింది. రబీ పంటలకు, తాగునీటికి కూడా ప్రస్తుతం తెలంగాణతో ముడిపడి వినియోగించుకోవాల్సి ఉంది.

గత ఫిబ్రవరిలో సాగర్ నుంచి 10 టిఎంసిలు తెలంగాణకు, ఆంధ్రకు కలిపి విడుదల చేశారు. గత నాలుగు నెలలుగా వర్షాలు ముఖం చాటేశాయి. ఉమ్మడి కృష్ణాజిల్లాలో వర్షపాతం చాలా సాధారణంగానే ఉంది. డిసెంబరు 20 తరువాత భారీ వర్షాలు కురవలేదు. ఈ నేపథ్యంలో ఖరీఫ్‌లో చివరి దశలో ఉన్న మిర్చికి, రబీలో సాగు చేసిన వరి, ఇతర పంటలకు నీటి విడుదల అరకొరగానే ఉంది. కానీ ప్రస్తుతం పంటలకు ఒక తడి అవసరం అంటున్నారు. మరోవైపు ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో తాగునీటి ఎద్దడి పెరుగుతోంది. గత ప్రభుత్వ హయంలో తాగునీటికి సంబంధించిన పనులు సకాలంలో పూర్తికాకపోవడం వల్ల అనేక పథకాలు పెండింగ్‌లో ఉన్నాయి.

ప్రకాశం బ్యారేజి

10 లక్షల టన్నుల ఇసుక నిల్వకు చర్యలు

●కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ ఆదేశం

ప్రజాశక్తి - విజయవాడ :
ప్రజావసరాలు, వచ్చే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని జిల్లాలోని స్టాక్ యార్డ్‌ల్లో 10 లక్షల టన్నుల ఇసుక నిల్వ చేయాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో ఆయన సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అమరావతి రాజధాని పనులు వేగవంతం కావడంతో చుట్టుపక్కల గ్రామాలతోపాటు జిల్లా వ్యాప్తంగా ప్రజలు నిర్మాణ పనులను చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలోని ఆలూరుపాడు, ఏటూరు, కంచల్ల, కీసర, ఇబ్రహీంపట్నం వద్ద ఉన్న స్టాక్ యార్డుల్లో మే 31వ తేదీ నాటికి పూర్తి స్థాయిలో ఇసుక నిల్వలు ఉంచాలన్నారు. ఇందుకుగాను ఆయా స్టాక్ పాయింట్లకు ప్రతి రోజు 200లకు పైగా లారీలు ఇసుకను సరఫరా చేయాలన్నారు. దీనిలో భాగంగా ఆలూరుపాడు స్టాక్ పాయింట్ వద్ద 50 వేల టన్నులు నిల్వలకు ప్రతి రోజు 15 లారీలు, ఏటూరు స్టాక్ పాయింట్ వద్ద 30 వేల టన్నులు నిల్వలకు 10 లారీలు, కంచెల్ల స్టాక్ పాయింట్ వద్ద 70 వేల టన్నుల నిల్వలకు 20 లారీలు, కీసర స్టాక్ పాయింట్ వద్ద 3 లక్షల 50 వేల టన్నుల నిల్వలకు 80 లారీలు, ఇబ్రహీంపట్నం ట్రక్ టెర్మినల్ స్టాక్ పాయింట్ వద్ద 4 లక్షల టన్నుల నిల్వలకు గాను 90 లారీల ఇసుకను సరఫరా చేసేలా ఏజెన్సీలు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో రావిరాల, మల్కాపురం, ఏటూరు, మున్నలూరు, సైదాపురం, గని ఆత్కూరు, దాములూరు ప్రాంతాలలో మరో 7 ఇసుక రీచ్‌లను గుర్తించినట్లు చెప్పారు. ఇటీవల కురిసిన అధిక వర్షం కారణంగా జగ్గయ్యపేట ప్రాంతంలో రైతుల భూములలో వరద నీరు ప్రవేశించి ఇసుక మేటలు వేసిందని తెలిపారు. ఇసుక మేటలను తొలగించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ఈసమావేశంలో గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎ.శ్రీనివాసరావు, అసిస్టెంట్ డైరెక్టర్ కె.వీరస్వామి, ఆర్ఐ కె.శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ కె. ఖ్యాతి, ఎం.బాబురావు, నందిగామ ఆర్‌డివో కె.బాలకృష్ణ తహశీల్దార్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

ప్రజారోగ్య వేదిక ఆధ్వర్యాన

20న రాష్ట్ర స్థాయి ఆరోగ్య సదస్సు

సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ సాయి ప్రసాద్, జి.విజయ్ ప్రకాష్, కె.స్వరూపరాణి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :
ప్రజారోగ్య వేదిక ఆధ్వర్యాన ఈనెల 20వ తేదీ ఉదయం 10 గంటలకు విజయవాడలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె)లో రాష్ట్ర స్థాయి ఆరోగ్య సదస్సు జరుగుతుందని వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు డాక్టర్ కె.వి.ఎస్.సాయి ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయ్ ప్రకాష్ వెల్లడించారు. విజయవాడ బాలోత్సవ భవన్లో మంగళవారం ఈ సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ సాయి ప్రసాద్, విజయ ప్రకాష్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా రాబోతున్న పది ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి పద్ధతిలో ప్రైవేటీకరించేందుకు ప్రయత్నించడం దారుణమన్నారు. నియోజక వర్గానికి ఒక సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని పిపిపి పద్ధతిలో ఏర్పాటు చేస్తామని చెబుతున్నారని, ఈ విధానంలో ఏర్పాటు చేస్తే మెడికల్ సీట్లను మార్కెట్లో సరుకులా అమ్ముకునే అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. దీంతో పేద, మధ్య విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతారని పేర్కొన్నారు. అంతేగాక వైద్య రంగంలో సేవా దక్పథం పోయి వ్యాపార దక్పథం పెరిగిపోతుందని, వైద్యం ఖర్చులు కూడా పెరిగిపోతాయని వివరించారు. పేదలకు ఉచిత వైద్యం అందే పరిస్థితి మరింత కష్టమవుతుందన్నారు. ప్రభుత్వ రంగంలో తీవ్రమైన వైద్యుల కొరత ఏర్పడుతుందని చెప్పారు. జి.విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ ఆరోగ్యం ప్రతి ఒక్కరి హక్కని, అందుకు రాజస్థాన్ తరహాలో రైట్ టూ హెల్త్ యాక్ట్‌ను మన రాష్ట్రంలో కూడా తీసుకురావాలని అన్నారు. బడ్జెట్‌లో వైద్య రంగానికి ఆరు శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఈనెల 20న ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం.వి.రమణయ్య అధ్యక్షతన సదస్సు నిర్వహించనున్నామని, దీనిలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ అంశంపై రిటైర్డ్ ఐఎఎస్, రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమం శాఖ మాజీ కార్యదర్శి డాక్టర్ పి.వి.రమేష్, రాష్ట్ర ఆరోగ్య బడ్జెట్ విశ్లేషణ అంశంపై ప్రముఖ విశ్లేషకులు డాక్టర్ డేవిడ్ సుధాకర్ మాట్లాడతారని తెలిపారు. ముఖ్య

(మిగతా 2లో)

నేడు సిఎం పర్యటన

ఏర్పాట్లు పరిశీలించిన సిపి

ప్రజాశక్తి - వన్‌టౌన్ :
ముఖ్యమంత్రి పర్యటనా ఏర్పాట్లను మంగళవారం నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు పరిశీలించారు. 16వ కేంద్ర ఆర్థిక సంఘం బృందం పర్యటనలో భాగంగా ఈనెల 16న భవానీపురం హరిత బెరం పార్క్‌లో రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఏర్పాటు చేస్తున్న కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొననున్నారు. ఈనేపథ్యంలో సిపి రాజ శేఖర బాబు, ఎపి ఫైనాన్స్ అడిషనల్ సెక్రెటరీ జె.నివాస్ తదితర శాఖల అధికారులతో కలిసి బేరం పార్క్, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. బందోబస్త్ ఏర్పాట్లపై అధికారులకు, సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు కె.జి.వి.సరిత, కష్ణమూర్తి నాయుడు, ఎస్.వి.డి.ప్రసాద్, ఎడిసిపి జి.రామ కష్ణ, పశ్చిమ ఎసిపి దుర్గారావు, పలువురు ఎసిపిలు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలిస్తున్న సిపి రాజశేఖరబాబు

హాస్టళ్ల మరమ్మతులు నిలిపివేత

●బిల్లుల చెల్లింపులో జాప్యమే కారణం !
●రూ.7.95 కోట్లతో 61 వసతి గృహాల మరమ్మతులకు టెండర్లు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

వసతి గృహాల మరమ్మతులను కాంట్రాక్టర్లు నిలిపివేస్తున్నారు. కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులో ప్రభుత్వం జాప్యం చేయడమే కారణంగా చెబుతున్నారు. తాజాగా డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ట్రస్టు (డిఎంఎఫ్‌టి) నిధులతో చేపట్టిన సంక్షేమ వసతి గృహాల మరమ్మతులకు బిల్లులు విడుదల కాలేదు. పూర్తయిన మరమ్మతులకు కూడా బిల్లులు విడుదల చేయకపోవడంతో కాంట్రాక్టర్లు ఎక్కడపనులు అక్కడే నిలిపివేశారు. కృష్ణాజిల్లాలోని 61 సంక్షేమ వసతి గృహాల్లో కనీస మరమ్మతులకు డిఎంఎఫ్‌టి రూ.7.95 కోట్లు మంజూరు చేసింది. ఈనిధులతో ఆయా వసతి గృహాల్లో తాగునీటి వసతి సమకూర్చాలి. టాయిలెట్లు, ఫ్లోరింగ్ మరమ్మతులు చేయాలి. కిటికీలు, దోమల నియంత్రణ నిమిత్తం డోర్‌లకు మెస్‌లు, షట్టర్లు అమర్చాలి. ఫ్యాన్‌లు, బల్బులు తదితర ఎలక్ట్రికల్ వర్కులు, రంగులు వేయడం వంటి పనులు చేయాలి. 36 సాంఘీక సంక్షేమం, 24 వెనుకబడిన తరగతులు, ఒక ఎస్‌టి వసతి గృహాల మరమ్మతులకు 2024 అక్టోబర్‌లో ఆంధ్రప్రదేశ్ విద్య, మౌలిక సదుపాయల అభివృద్ధి సంస్థ (ఎపిఈడబ్ల్యూఐడిసి) టెండర్లు పిలిచింది. ఈ పనులను 17 మంది కాంట్రాక్టర్లు దక్కించుకున్నారు. ఐదు నెలల్లో రూ.77.8 లక్షల విలువైన 12 పనులు పూర్తి చేశారు. టెండరు నిబంధనల ప్రకారం పూర్తయిన వసతి గృహాల పనులకు బిల్లులు చెల్లించాలి. కానీ ప్రభుత్వం ఇంకా నిధులు విడుదల చేయలేదు. మరో 33 పనులకు సంబంధించి రూ.4.50 కోట్ల విలువైన పనులు జరిగాయి. ముందస్తుంగా పెట్టుబడి పెట్టి చేసిన పనులకు సకాలంలో బిల్లులు విడుదల కాకపోవడంతో చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించుకోవాల్సి వస్తోందని

(మిగతా 2లో)

నిలిచిన పెడన హాస్టల్ మరమ్మతులు

22 వరకు పోషణ్ పఖ్వాడా : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : ఈనెల 8 నుంచి 22వ తేదీ వరకు నిర్వహిస్తున్న 7వ పౌష్టికాహార పక్షోత్సవం (పోషణ్ పఖ్వాడా) సందర్భంగా స్పెషల్ డ్రైవ్ కింద అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ సమన్వయ శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వివిధ శాఖల అధికారులతో కలిసి పోషణ్ పఖ్వాడా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో ప్రత్యేక బందాలు ఇంటింటినీ సందర్శించాలన్నారు. పోషకాహారంపై ర్యాలీలు, సమావేశాలు తదితరాలను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ డి.శ్రీలక్ష్మి, కోఆర్డినేటర్ సీహెచ్ సాయిగీత, డీఈవో యూవీ సుబ్బారావు, డీఆర్‌డీఏ పీడీ నాంచారరావు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి పాల్గొన్నారు.

తాగునీటిని పునరుద్ధరించండి : విఎంసి కమిషనర్

ప్రజాశక్తి - విజయవాడ : పైప్లైన్‌కు మరమ్మతులు సత్వరమే చేసి తాగునీటి సరఫరాపు పునరుద్ధరించాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. మంగళవారం రాత్రి గుణదల బూస్టర్ వద్ద పైప్ లైన్లు దెబ్బతిన్నందున విజయనగర్ కాలనీ, రామాలయం వీధి, ఇంద్రలోక్ ఎస్టేట్, ఈఎస్ఐ హాస్పిటల్ పరిసర ప్రాంతాలు, కుమ్మరి బజార్, ఒకటవ డివిజన్లో కొన్ని ప్రాంతాలలో తాగునీటి సరఫరా తాత్కాలికంగా నిలిచిందని కమిషనర్ పేర్కొన్నారు. పైప్లైన్లకు సత్వరమే మరమ్మతులు చేసి తాగునీటి సరఫరా పునరుద్ధరించాలని ఆదేశించారు.

రేపు నీటి సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - విజయవాడ : గవర్నర్‌పేట వద్ద గల 1137 కెఎల్ సామర్థ్యం గల తాగునీటి సరఫరా రిజర్వాయర్-2 ఔట్‌లెట్ వాల్ మార్చుటంతో ఈనెల 17వ తేదీ సాయంత్రం పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాను నిలిపివేయనున్నట్లు నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్కిల్ -3 పరిధిలోని 19వ డివిజన్‌లో గల లబ్బీపేటలోని అమెరికన్ హాస్పిటల్ రోడ్డు, అన్నమయ్య రోడ్డు, పున్నమితోట, ఆశ్రమం రోడ్డు, పోలీస్ క్వార్టర్స్ ప్రాంతాల వారికి నీటి సరఫరా ఉండదని తెలిపారు. సర్కిల్-2 పరిధిలోని 23వ డివిజన్‌లో గల గవర్నర్‌పేట, సూర్యారావుపేట, 24వ డివిజన్‌లోని న్యూ గిరిపురం, కస్తూర్‌బాయ్ పేటలో నీటి సరఫరా ఉండదని తెలిపారు. 18వ తేద నుండి యథావిధిగా నీటి సరఫరా ఉంటుందని తెలిపారు. సరఫరా నిలుపుదల సమయంలో ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

మొదటిపేజీ తరువాయి

హాస్టళ్ల మరమ్మతులు నిలిపివేత

కాంట్రాక్టర్లు ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలోనే మిగిలిన పనులను నిలిపివేశారు.

ఆరేళ్లుగా రూ.1.60 కోట్లు పెండింగ్

ఆర్థిక సంవత్సరంలో 24 మంది కాంట్రాక్టర్లు జిల్లాలోని పలు వసతి గృహాల్లో అభివృద్ధి పనులు చేశారు. వారికి ఆరేళ్లుగా రూ.1.60 కోట్ల మేర బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. గత వైసిపి ప్రభుత్వం ఈ బిల్లులు చెల్లించలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిదినెలలైనా కూడా ఈ బిల్లుల చెల్లింపుల గురించి పట్టించుకోలేదు. దీంతో కాంట్రాక్టర్లు అధిక మొత్తంలో పెట్టుబడి పెట్టి పనులు చేసేందుకు ఆసక్తి చూపడం లేదు. బిల్లుల చెల్లింపులో ప్రభుత్వాలు కొద్దిపాటి జాప్యం చేసినా ఎక్కడి పనులు అక్కడే నిలిపివేస్తున్నారు.

పున:ప్రారంభం నాటికి పనులు పూర్తి చేస్తాం

ఎన్.రాయన్న, ఎపిఈడబ్ల్యూఐడిసి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కృష్ణాజిల్లా డిఎంఎఫ్‌టి పనుల వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి అందిస్తున్నాం. పూర్తయిన పనుల వివరాలను తెలియజేశాం. త్వరలోనే కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తాం. వసతి గృహాలు పున: ప్రారంభం నాటికి మిగిలిన పనులు పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం.

20న రాష్ట్ర స్థాయి ఆరోగ్య సదస్సు

అతిథులుగా ఐఎంఐ మాజీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి.సమరం, మాజీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వి.రాంప్రసాద్, ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎ.పూర్ణానంద్, ప్రముఖ వాస్క్యులర్ సర్జన్ డాక్టర్ మాకినేని కిరణ్, ప్రజారోగ్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టి.కామేశ్వరరావు, జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు, ఎంబివికె కార్యదర్శి పి.మురళీ కృష్ణ పాల్గొంటారని తెలిపారు. మీడియా సమావేశంలో ఎంబివికె బాధ్యులు కె.స్వరూప రాణి, జెవివి బి.రవి కుమార్ పాల్గొన్నారు.

దేశ విదేశీ యాప్‌లను రద్దు చేయాలి

●విజయవాడ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ డిమాండ్ ●22న ఆటో ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ

మాట్లాడుతున్న దుర్గారావు

ప్రజాశక్తి - విజయవాడ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలోనే యాప్‌లు ఏర్పాటు చేయాలని కోరుతూ ఈనెల 22న విజయవాడ బిఆర్‌టిఎస్ రోడ్డులో జరిగే ఆటో ర్యాలీని విజయవంతం చేయాలని విజయవాడ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి కె.దుర్గారావు పిలుపునిచ్చారు. విజయవాడ రైల్వేస్టేషన్ మెయిన్ గేటు వద్ద మంగళవారం ఆటో కార్మికుల విస్తత సమావేశం జరిగింది. అనంతరం ర్యాలీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ ఓలా, ఊబర్, ర్యాపిడ్ వంటి దేశ, విదేశీ యాప్‌ల కారణంగా ఆటో రంగం పూర్తిగా దెబ్బతింటోందన్నారు. దీని కారణంగా కిరాయిలు గిట్టుబాటు కాక ఆటో కార్మికులు రోజుకి రూ.200 నుండి రూ.500 సంపాదించడమే కష్టంగా మారిందని తెలిపారు. ఆదాయం లేకపోవడంతో వారి కుటుంబాలు అప్పులు చేసి బతకాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఆటో యజమానులు ఆటో ఫైనాన్స్ కట్టలేక ఆటోలు అప్పజెప్పాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. అందువల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటు యాప్‌లను రద్దు చేసి ప్రభుత్వాలే యాప్‌లను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.కె దుర్గావళి, రైల్వే స్టేషన్ ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎ.వి రెడ్డి, డి.కోటయ్య, ఆర్.సుబ్బరాజు, టి.ప్రభుదాసు, తాటి రమేష్ పాల్గొన్నారు.

24న ఎన్నికల డ్యూటీ సర్టిఫికెట్ల కోసం ఆందోళన : ఫ్యాప్టో

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎన్టీఆర్ జిల్లాలో గత సంవత్సరం ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు, ఇతర సిబ్బందికి పూర్తి డ్యూటీ సర్టిఫికెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24 న కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహిస్తామని ఫ్యాప్టో నేతలు హెచ్చరించారు. ఈ మేరకు నగరంలోని కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ ఎం.లక్ష్మీ నరసింహంకు మంగళవారం ఫ్యాప్టో ఎన్‌టిఆర్ జిల్లా చైర్మన్ సుందరయ్య, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఇంటి రాజు తదితరులు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సుందరయ్య మాట్లాడుతూ గత ఏడాదిలో జరిగిన సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా ప్రిసైడింగ్ ఆఫీసర్లు, ఎపిఒలు, ఒపివోలు, ఇతర సిబ్బంది విధులు నిర్వహించారని తెలిపారు. గత ఏడాది ఏప్రిల్ 13,14 తేదీలు, మే 4, 6 తేదీల్లో శిక్షణకు హాజరయ్యారని, మే 13న పోలింగ్, ఆ తర్వాత ఓట్ల లెక్కింపు, అలాగే పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటెషన్ సెంటర్లో విధులు నిర్వహించారని తెలిపారు. ఈ నేపథ్యంలో విధులు నిర్వహించిన వారందరికీ జిల్లాలోని అందరి ఆర్ఓ ల ద్వారా ఆన్లైన్లో డ్యూటీ సర్టిఫికెట్ ఇప్పించాలని గతంలో కలెక్టర్‌కు ఉపాధ్యాయ సంఘాలు వినతిపత్రం సమర్పించాయని తెలిపారు. అయినా ఇప్పటికీ రిటర్నింగ్ అధికారులు డ్యూటీ సర్టిఫికెట్ పూర్తి స్థాయిలో ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ నెల 24న కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో జిల్లా నాయకులు కె శ్రీనివాసరావు, జి.అనుగ్రహ ప్రసాద్, నయీం అహ్మద్, జె.రామకృష్ణ పాల్గొన్నారు.

మెగా డిఎస్‌సి ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ బిసీ స్టడీ సర్కిల్‌లో మెగా డిఎస్‌సి పరీక్షలకు ఆన్ లైన్ లింక్ ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు స్టడీ సర్కిల్ సంచాలకులు కె.లక్ష్మీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. టెట్ (టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్) పరీక్షలో అర్హత సాధించిన బిసి, ఎస్‌సి, ఎస్‌టి, ఇబిసి కేటగిరీలకు చెందిన అభ్యర్థుల నుండి ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. టెట్‌లో అర్హత సాదించిన వారు మార్కుల జాబితా, కుల, ఆదాయ ధవీకరణ పత్రాలు (తెల్ల రేషన్ కార్డు), ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోను దరఖాస్తునకు జత చేసి డైరెక్టర్, ఎపి బిసి స్టడీ సర్కిల్, విజయవాడ, డోర్. నెంబర్: 74-2-1/5, ప్లాట్ నెంబర్: 34ఎ, పండరీపురం, అశోక్ నగర్, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా కార్యాలయంలో అందజేయాలని కోరారు. దరఖాస్తులను ఇదే కార్యాలయం నుండి పొందవచ్చని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు నేరుగా కార్యాలయ సిబ్బంది ఫోన్ నెంబరు 9966849937, 9505094349, 8688855255లో సంప్రదించవచ్చని ఆమె పేర్కొన్నారు.

21న ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి - విజయవాడ : అమరావతి కంటి ఆసుపత్రి సహకారంతో ఈనెల 21వ తేదీ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు గడ్డం బాల వెంకట రవికుమార్, ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కంటి ఉచిత వైద్య శిబిరంలో దష్టి దోషాలు, క్యాటరాక్ట్, నీటికాసులు, నల్లగుడ్లు, మెల్లకన్ను, మైగ్రేన్ తలనొప్పి వంటి సమస్యలకు సంబంధించిన పరీక్షలు చేస్తారని తెలిపారు. కంటి సమస్యలతో బాధ పడే వారికి ఉచితంగా మందులు, ఐ డ్రాప్స్ అందజేస్తారని పేర్కొన్నారు. ఛాంబర్ సభ్యులు, వారి కుటుంబ సభ్యులు, వ్యాపార సంస్థల సిబ్బంది, ముఠా కార్మికులు కంటి వైద్య శిబిరంలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

అన్ని విద్యాసంస్థల్లో ఈగల్ క్లబ్‌లు : కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి - విజయవాడ : మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించేందుకు, మత్తు పదార్థాలు వినియోగిస్తున్న వారిని గుర్తించి.. సక్రమ మార్గంలో నడిపించేందుకు అన్ని విద్యాసంస్థల్లో ఈగల్ (ఎలైట్ యాంటీ నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్) క్లబ్‌లు ఏర్పాటయ్యేలా చూడాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నియంత్రణ, దుష్ప్రభావాలు, అవగాహన కార్యక్రమాల నిర్వహణ, కౌన్సెలింగ్ సేవలు తదితరాలపై మంగళవారం కలెక్టరేట్‌లో ఆయన ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు.

ధాన్యం రైతులను ఆదుకోండి

కలెక్టర్‌కు ఎంపి కేశినేని చిన్ని విజ్ఞప్తి

ప్రజాశక్తి - విజయవాడ : ఇటీవల జిల్లాలో కురిసిన అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని రైతుల వద్ద నుంచి మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) సంబంధిత జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు. వర్షాల కారణంగా జిల్లాలో కొన్ని చోట్ల పంటలు తీవ్రంగా దెబ్బతిన్న, మరికొన్ని చోట్ల కల్లాలు, మిల్లులు వద్ద ఉన్న ధాన్యం తడిసిన విషయాన్ని తెలుసుకున్న ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తక్షణం తడిసిన ధాన్యం కొనుగోలు అంశంపై కలెక్టర్ లక్ష్మీశతో ఫోన్‌లో మాట్లాడారు. రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా రైతు సేవ కేంద్రాల ద్వారా తడిసిన ధాన్యంతో పాటు తేమ శాతం ఎక్కువ ధాన్యాన్ని, నూకలకు మినహాయింపు ఇచ్చి కొనుగోలు చేయాలని సూచించారు. ఈ ఖరీప్ సీజన్‌లో ప్రభుత్వం సూచించిన మద్దతు ధర ప్రకారమే సాధారణ రకం ధాన్యం క్వింటాకు రూ.2,300లు, గ్రేడ్ ఎ రకం ధాన్యం క్వింటాకు రూ.2,320 చెల్లించి కొనుగోలు చేయాలని కోరారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతుల నుంచి తడిసిన ధాన్యం కొనుగోలు చేసి ఆదుకుంటుమని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - విజయవాడ : గవర్నర్పేట సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కెవి ఏఎస్ రోడ్డు ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్లు, మరమ్మత్తుల నిమిత్తం బుధవారం ఉదయం 7 నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏపీ సిపిడిసిఎల్ విజయవాడ టౌన్ కార్యనిర్వాహక ఇంజినీర్ పి.రవీంద్రబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హుస్సేన్ సాహెబ్ వీధి, మహమ్మద్ యాసిన్ వీధి, రామ్ మందిరం వీధి, చింతా వారి వీధి, దాసు వారి వీధి, మసీదు వీధి, జలీల్ వీధి, దుర్గయ్య వీధి, మొహిద్దిన్ వీధి, సంజీవయ్య కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ఉపాధ్యాయుడికి పదేళ్ల జైలు

ప్రజాశక్తి - విజయవాడ : బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితుడికి పదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.20 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. 2018 జూలై 23న సూర్యారావుపేట పోలీసుస్టేషన్ పరిధిలోని ఓ పాఠశాలలో బాలికతో విజయవాడ భవానీపురం జోజినగర్ ప్రాంతానికి చెందిన ఉపాధ్యాయుడు పుల్లేటికుర్తి భువన చంద్ర అసభ్యంగా ప్రవర్తించాడు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి విచారించారు. అతడిని అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. అనంతరం చార్జ్‌షీట్ ఫైల్ చేశారు. కోర్టులో విచారణ అనంతరం భువన చంద్రపై నేరం రుజువుకావడంతో మంగళవారం విజయవాడ పోక్సో కోర్టు న్యాయమూర్తి వి.భవానీ పదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.20 వేల జరిమాన విధిస్తూ తీర్పు చెప్పాఉ. బాధిత బాలికకు రూ.3 లక్షలు నష్టపరిహారం కింద అందజేయాలని డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ ఆథారిటీని ఆదేశించారు. జరిమానా నుండి రూ.10 వేలు ఆ బాలికకు అందజే యాలని ఆదేశించారు. ఈకేసులో ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి.కష్ణ వేణి, సిఎంఎస్ ఇన్‌స్పెక్టర్ జగదీశ్వరరావు, అప్పటి సూర్యారావు పేట ఎస్ఐ దుర్గారావు, ప్రస్తుత సూర్యారావుపేట సిఐ అహ్మద్ అలీ, సిఎంఎస్ సిబ్బంది పర్యవేక్షణలో 13 మంది సాక్షులను విచారించారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి మంగళవారం ఉదయం జయరాం సినిమా థియేటర్, గాంధీనగర్, సాయిరాం సినిమా థియేటర్, సౌమ్య సినిమా థియేటర్లలో విఎంసి సిబ్బంది ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించే విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజా, ఎన్టీఆర్ కాంప్లెక్స్ వ్యాపారస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్థలము అమ్మబడును

కృష్ణాజిల్లా, కంకిపాడు, శ్రీనివాసానగర్, బ్యాంక్ కాలనీ, నివాసితురాలైన నేను నుగలాపు దుర్గ తండ్రి లేటు శొంఠి కోటేశ్వరరావు, నా తండ్రి గారైన శొంఠి కోటేశ్వరరావు గారికి సంబంధించిన ఆస్తి పోరంకి గ్రామం, సర్వే నంబర్ - 451/1 లోని 149.5 చదరపు గజాలలోని ఖాళీ స్థలము అమ్మబడును. కొనదలచిన వారు క్రింది తెలిపిన ఫోన్ నెంబర్‌కు సంప్రదించ గలరు. మరియు ఎవరికైనా అభ్యంతరం ఉన్న యెడల ఏడు రోజులు లోపల తెలుపగలరు

నుగలాపు దుర్గ
తండ్రి శొంఠి.కోటేశ్వరరావు
శ్రీనివాసా నగర్, బ్యాంక్ కాలనీ,
కంకిపాడు, కృష్ణా జిల్లా
ఫోన్ నెంబర్.8977679259

తాగునీటి చెరువులన్నీ నింపాలి : కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

వేసవిలో జిల్లాలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈనెల 16వ తేదీన ప్రకాశం బ్యారేజీ నుండి కాలువలకు నీటిని వదలాలని, ఒక కార్యాచరణ ప్రణాళిక ప్రకారం జిల్లాలోని అన్ని సమ్మర్ స్టోరేజ్ చెరువులను పూర్తిగా నింపుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జలవనరులు, ఆర్డబ్ల్యూ ఎస్, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలో తాగునీటి స్థితిగతులపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వేసవిలో ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటికి కొరత రాకుండా జిల్లాలోని 266 సమ్మర్ స్టోరేజ్ చెరువులను పూర్తిగా నింపాలన్నారు. కాలువ చివర్లో ఉన్న సమ్మర్ స్టోరేజ్ చెరువులను ముందుగా నింపాలన్నారు.నీటిని నింపుకొనుటకు అవసరమైన పైపులు, మోటార్లు, ఆయిల్స్ తదితర సామాగ్రి సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఒక చుక్క నీరు కూడా చేపల చెరువులకు పోకుండా గట్టి నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్, పంచాయత్ రాజ్, జలవనరులు, మత్స్యశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎక్కడ మంచినీటికి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఎవరైనా నీటిని దారి మళ్ళిస్తే వెంటనే మోటార్లను స్వాధీనం చేసుకుని తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో ఏమాత్రం జాప్యం చేయడం కానీ,రాజీ పడడం కానీ చేయరాదని హెచ్చరించారు.కార్యాలయాల్లో కంట్రోల్ విభాగాలను ఏర్పాటు చేసి తాగునీటి సమస్యలు లేకుండా పర్యవేక్షించాలన్నారు. బందరులో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు అన్ని పూర్తిగా నింపుకోవడం జరిగిందన్నారు.జిల్లాలోని ఏ చెరువులో ఏ తేదీన నీటితో నింపారు, నిలువ సామర్థ్యము, నీరు ఎన్ని రోజులు వరకు సరిపోయాయో వాటి వివరాలు అందజేయాలన్నారు. ఏ చెరువులో పూడికలు తొలగించాలో వాటి వివరాలను అందజేస్తే ఉపాధి హామీ పథకం కింద పూడికల తొలగింపు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు.ప్రకాశం బ్యారేజీ నుండి నీరు వదిలితే మూడు రోజులకు మచిలీపట్నం చేరుకుంటాయని జలవనరుల శాఖ అధికారులు కలెక్టర్ కి వివరించారు.అలాగే కోర్టు కేసుల పరిష్కారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి పరిష్కరించాలన్నారు. సకాలంలో వఖాలతులు కౌంటర్లు దాఖలు చేయాలన్నారు .స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కార్యాలయాలలో ఉన్న ఎలక్ట్రానిక్ వధా సామాగ్రిని విక్రయించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో జల వనరుల శాఖ ఎస్ ఈ మోహన్‌రావు, ఈఈలు ఆంజనేయ ప్రసాదు, రవి కిరణ్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ నటరాజు, డిపిఓ జె .అరుణ, మచిలీపట్నం, పెడన, గుడివాడ, తాడిగడప మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు, గోపాలరావు, శ్రీనివాసరావు, భవానీ ప్రసాద్ పాల్గొన్నారు.

విధుల్లో చేరిన గైనకాలజిస్ట్‌కు సత్కారం

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో ఖాళీగా ఉన్న గైనకాలజిస్ట్ పోస్టు భర్తీకి శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ కృషి కారణమని వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు మంగళవారం గైనకాలజిస్ట్‌గా వైద్యశాలలో విధులలో చేరిన డాక్టర్ బండి నాగశ్రీని ఆసుపత్రి కమిటీ డైరెక్టర్లు కొల్లూరి వెంకటేశ్వరరావు, బొచ్చు కృష్ణకుమారి, తుంగల వెంకటగిరి, వైద్యశాల సూపర్డెంట్ జయ్‌కుమార్, టిడిపి మహిళా నియోజకవర్గ అధ్యక్షురాలు బండే కనకదుర్గ స్వాగతం పలికి సత్కరించారు. ఖాళీగా ఉన్న గైనకాలజిస్ట్ పోస్టు భర్తీకి కృషి చేసిన శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్కు ఈ సందర్భంగా అభివృద్ధి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేంద్రనాథ్ అట్రా సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ వంగర శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ జగదీష్‌కు పితృవియోగం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: ప్రముఖ వైద్యులు, కరోనా సమయంలో ఎంతోమందికి సహాయ సహకారాలు అందించిన డాక్టర్ జగదీష్ తండ్రి చక్క నాగేశ్వరరావు సోమవారం కన్నుమూశారు. డాక్టర్ జగదీష్ తండ్రి మరణం ఆయన కుటుంబంతో పాటు వారిని అభిమానించే ఎంతోమందికి బాధ కలిగించే రోజు అని పలువురు సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం జరిగిన నాగేశ్వరరావు అంతిమయాత్రలో సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



గుడివాడ మున్సిపల్ కమిషనర్‌గా మనోహర్

ప్రజాశక్తి-గుడివాడ: గుడివాడ మున్సిపల్ కమిషనర్‌గా ఎస్.మనోహర్ నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఉత్తర్వులు జారీ చేశారు. కాకినాడ డిప్యూటీ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న మనోహర్ బదిలీపై గుడివాడ మున్సిపల్ కమిషనర్‌గా వస్తున్నారు. ప్రస్తుత కమీషనర్ బి.శ్రీనివాసరావు గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ కార్యదర్శిగా బదిలీ అయ్యారు.

మత్స్యకార భరోసా పట్ల హర్షం

ప్రజాశక్తి-అవనిగడ్డ: ఈ నెల 26న మత్స్యకార భరోసా రూ.20 వేలు అందించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించడం పట్ల ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ మత్స్యకారుల సేవా సమితి ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన అవనిగడ్డ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. సముద్రంలో చేపల వేట నిషేధ కాలములో మత్స్యకార భరోసా రూ పది వేల నుంచి 20 వేల వరకు పెంచుతామని ఇచ్చిన హామీ కూటమి ప్రభుత్వం నెరవేర్చబోతుందన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు నాగాంజనేయులు తెలిపారు

అంగన్వాడీ సేవలపై అవగాహన

ప్రజాశక్తి-ఉయ్యూరు: అంగన్వాడి కేంద్రాల లబ్ధిదారులు పోషణ ట్రాకర్ ను సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ కంకిపాడు సూపర్వైజర్ బేబీ సరోజినీ కోరారు. మండలంలోని కాటూరులో మంగళవారం పౌష్టికాహార పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా తల్లులకు అంగన్వాడి కేంద్రం నుంచి అందిస్తున్న సేవలపై అవగాహన కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రావణి, మహిళా సంరక్షణ కార్యదర్శి అనూష పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

ప్రజాశక్తి-చల్లపల్లి: పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని స్వచ్ఛ చల్లపల్లి కన్వీనర్ డాక్టర్ డీ.ఆర్.కే ప్రసాద్ అన్నారు. మంగళవారం చల్లపల్లి మండలం పాగోలు రోడ్డులో స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమం జరిగింది. డాక్టర్ డీ.ఆర్.కే ప్రసాద్ - డాక్టర్ తరిగోపుల పద్మావతి దంపతుల ఆధ్వర్యంలో స్వచ్ఛ కార్యకర్తలు శ్రమదానం చేశారు. రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు, చెత్త తొలగించారు. కార్యక్రమంలో వివేకానంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్, విశ్రాంత ప్రిన్సిపాల్ రామారావు పాల్గొన్నారు.

డస్ట్‌బిన్లు పంపిణీ చేస్తున్న విజయసారథి

డస్ట్‌బిన్లు వితరణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

సింగలూరు గ్రామాభివృద్ధిలో తాము సైతం ఉన్నామని మహిళలు ముందుకు రావడం అభినందనీయమని ఎంపీడీవో టీ విజయసారథి అన్నారు. భాగ్యవిధాత ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సింగలూరు హెూమ్ ఎకో ఫ్రెండ్లీ ప్రోడక్ట్స్ "షీ" (మహిళలు విస్తరాకుల తయారీ కేంద్రం)సౌజన్యంతో పంచాయతీకి తడి చెత్త పొడి చెత్త సేకరణ రిక్షా, ఇంటింటికి తడి, పొడి చెత్త సేకరణ డస్ట్ బిన్లు వితరణ చేయగా వాటిని ఎంపీడీవో చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రాల గ్రామ సర్పంచ్ కె.అర్జునరావు, ఉప సర్పంచ్ నందం శ్రీనివాసరావు ఏవో ఎండి ఇమ్రాన్, భాగ్య విధాత చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ బండారు శ్యామ్ కుమార్, ఉపాధ్యక్షురాలు బండారు సరస్వతి, కార్యదర్శులు చాపరాల రాజేష్, ఏజేఎల్ నరసింహారావు, ఎలీషా రావు పాల్గొన్నారు.

అంబేద్కర్ చిత్రపటం ఆవిష్కరణ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

కృష్ణా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ రసాయన శాస్త్ర విభాగంలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఆవిష్కరించారు. మంగళవారం రసాయన శాస్త్ర విభాగం సెమినార్ హాలులో సహాయ ఆచార్యులు డా.అనిల్ బహుకరించిన డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటమును రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు ఆవిష్కరించారు. తొలుత డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. కోటేశ్వరరావు, విభాగ అధిపతి డా సుజాత పాల్గొన్నారు.

మొవ్వ క్షేత్రయ్య జూనియర్ కళాశాలలో సంబరాలు

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వలోని క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు మంగళవారం విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. మొవ్వ జూనియర్ కళాశాలలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో కృష్ణా జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచినందుకు ప్రిన్సిపాల్, స్టాఫ్ ప్రతి గ్రూపు నుండి ప్రథమ, ద్వితీయ స్థానం పొందిన విద్యార్థులు వారి తల్లిదండ్రులను, గ్రామస్తులతో కళాశాలలో అభినందన సభ నిర్వహించారు. గత మూడు సంవత్సరాల నుండి హ్యాట్రిక్ పొంది జిల్లా ప్రథమ స్థానం కైవసం చేసుకోవడం మొవ్వ పరిసర ప్రాంత విద్యార్థులకు గర్వకారణమని తెలిపారు. విద్యార్థులు వారి ఆనంద ఉత్సాహాన్ని తెలుపుకొని ఉన్నత విద్యలు ఇలాగే ఉత్తీర్ణత పొంది త్వరగా ఉద్యోగాలు సాధిస్తామని తెలిపారు తదానంతరం కళాశాల ముందు విద్యార్థులు,తల్లిదండ్రులు, అధ్యాపకులు, ప్రిన్సిపాల్ గ్రామస్తులు అందరు కలిసి టపాసులు కాల్చి మిఠాయిలు పంచుకుని తమ ఆనందాన్ని తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ డి సుధాకర్ మరియు గ్రామ పెద్దలు మండవ కోటేశ్వరావు కళాశాల సిబ్బంది పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

నీటి ఎద్దడి లేకుండా చర్యలు : కాగిత

ప్రజాశక్తి-గూడూరు: గూడూరు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పెడన నియోజవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ మండలంలోని 22 ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క లబ్ధిదారులకు చేరే విధంగా చూడాలని, వేసవికాలం గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ మరియు ఇరిగేషన్ అధికారులను సూచించారు. సమస్యలు పరిష్కరించేందుకు తను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని తెలిపారు. ఈ సమావేశంలో డిసి చైర్మన్ పోతన స్వామి, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ కృష్ణప్రసాద్

అగ్ని ప్రమాదాలపై అవగాహన

ప్రజాశక్తి-మొవ్వ

అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజున మంగళవారం కూచిపూడి, మొవ్వ బస్ స్టేషన్ లో, మొవ్వ జె.జె.నగర్‌లలో అగ్నిమాపక సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. సాధారణ జాగ్రత్తలు, వంట ఇంటిలో జాగ్రత్తలు తదితర అంశాలపై సూచనలు ఇచ్చారు. గ్యాస్ లీకై మంటలు వచ్చినప్పుడు తీసుకోవాల్సిన ప్రాథమిక చర్యలను డెమోచేసి చూపించారు. ఈ కార్యక్రమంలో మండల అగ్రిమాపక అధికారి కొణతం వెంకటేశ్వరరావు, లీడింగ్ ఫైర్ మెన్స్ ఎల్ వెంగళరావు, ఏవి పూర్ణచంద్రరావు, డ్రైవర్, ఆపరేటర్లు కే శ్రీనివాసరావు, జి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

24న ధర్నాను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-గన్నవరం: భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24వ తేదీన కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొనాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు బత్తుల శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సంఘ కార్యాలయంలో ధర్నా కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం కార్మికులకు పథకాలు తప్పకుండా చేసిందన్నారు. 1214 లాంటి అనేక జీవోలు తెచ్చి కార్మికుల బతుకులతో ఆటలాడిందని చెప్పారు. కూటమి ప్రభుత్వం కార్మికులకు అనేక వాగ్దానాలు చేసిందని, వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని తెలిపారు. సంక్షేమ బోర్డు నిధులను కార్మికుల సంక్షేమానికి పూర్తిస్థాయిలో నిర్వహించాలని డిమాండ్ చేశారు. రవన్న నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ధర్నా చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మోట మరి నాగ బ్రహ్మాచారి, బాషా, శ్రీమన్నారాయణ, చెరువుగట్టు ప్రసాద్, నారాయణ, సిఐటియు నాయకులు మిరప నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

రచయిత అల్లాడ ప్రథమ వర్ధంతి

ప్రజాశక్తి - తిరువూరు : తన రచనల ద్వారా తెలుగు భాషకు సేవలందిం చిన ప్రముఖ రచయిత అల్లాడ నారాయణరావు అని అరసం మాజీ అధ్యక్షుడు పసుపులేటి వెంకయ్య అన్నారు. తిరువూరు రచయితల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రాజు పేటలో తిరసం అధ్యక్షురాలు ఉయ్యూరు అనసూయా నివాసంలో నారాయణరావు ప్రథమ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాషలో తెనాలి రామకృష్ణ, ప్రభుత్వం కళ్లు మూసుకోలేదు, ఆహుతి, కర్ణ హృదయం, భరత శపథం, రావణ పరితాపం, అశ్వత్థామహతః, అప్పాజీ అంతిమ యాత్ర, మొండోడు, మహాభారతేతిహాసము, కర్ణుని పాత్ర - వ్యక్తిత్వం, రుచీ దేవి, త్యాగరాజ స్వామి చరిత్ర గ్రంథంతో పాటు గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 8వ తరగతి తెలుగు ఉపవాచకం కోసం నారాయణరావు రాసిన మణిదీపాలు మంచి పేరు తెచ్చిపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో అరసం ప్రధాన కార్యదర్శి రేపాక రఘునందన్, కార్యదర్శి ఈడే భరత కుమారి, మందడపు రాంప్రదీప్ తది తరులు పాల్గొన్నారు.

మాజీ ఉపసర్పంచ్‌కు నివాళి

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలు గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్ గుంటి తిరుపతయ్య మృతి చెందారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకొని ఆయన మృతదేహానికి వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వేల్పుల రవికుమార్ నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

చలివేంద్రం ప్రారంభిస్తున్న బ్యాంకు చైర్మన్, తదితరులు

చలివేంద్రం ప్రారంభం

విజయవాడ : వేసవిలో విజయవాడ ప్రజల దాహార్తిని తీర్చేందుకు గానూ కనకమహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంకు ఆధ్వర్యంలో సోమవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. విజయవాడలోని గురునానక్ కాలనీలో బ్యాంకు శాఖ వద్ద ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని బ్యాంకు చైర్మన్ కొమ్మారెడ్డి రాంబాబు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ బ్యాంకు సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. విశాఖలోని అక్కయ్యపాలెంలో ప్రధాన కార్యాలయంగా ఏర్పాటైన తమ బ్యాంకు గడిచిన 25 ఏళ్లలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలో 34 శాఖలను ఏర్పాటు చేసుకుని, రూ.1000 వెయ్యి కోట్ల డిపాజిట్లు, రూ.700 కోట్లు రుణాల మంజూరుతో రూ.1700 కోట్లు వ్యాపారాన్ని కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ముఖ్యకార్యనిర్వాహణాధికారి కె.శ్యామి కిషోర్, డీజీఎం రామకష్ణ, ఓఎస్డీ శాస్త్రి, రీజనల్ మేనేజరు మురళీ పాల్గొన్నారు.

సుబ్బరాజు సేవలు మరువలేనివి

ప్రజాశక్తి - వన్ టౌన్ : విజయవాడ కార్పొరేటర్‌గా, డిప్యూటీ మేయర్‌గా, ఫ్లోర్ లీడర్‌గా, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేగా, సీపీఐ నగర కార్యదర్శిగా కాకర్లపూడి సుబ్బరాజు విజయవాడ నగర అభివద్ధికి చేసిక కృషి శ్లాఘనీయమని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు కొనియాడారు. సీపీఐ నగర మాజీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె.సుబ్బరాజు నాలుగవ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం వన్‌టౌన్ లెనిన్ భవన్ లో నిర్వహించారు. సుబ్బరాజు చిత్రపటానికి జి.కోటేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో కొండ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పనకు, ఇళ్ల పట్టాలు ఇప్పించడంలో సుబ్బరాజు చేసిన సేవలు ఎప్పటికీ మరువలేమన్నారు. సింగ్ నగర్ ఫ్లై ఓవర్ నిర్మాణం ఎమ్మెల్యేగా సుబ్బరాజు, నాటి మేయర్ టి.వెంకటేశ్వరరావు కృషి వల్లే సాధ్యమైందని చెప్పారు. నగర సహాయ కార్యదర్శి నక్క వీరభద్ర రావు అధ్యక్షత వహించగా లంక దుర్గారావు వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి వర్గ సభ్యులు మూలి సాంబశివరావు, పంచదార్ల దుర్గాంబ, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సామాజిక చైతన్య యాత్ర

యాత్రలో భాగంగా మాట్లాడుతున్న శ్రీదేవి, ఆదిలక్ష్మి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఐద్వా సామాజిక చైతన్య యాత్రలో భాగంగా విజయవాడ 50డివిజన్ మహిళా సంఘం ఆధ్వర్యంలో సామాజిక చైతన్య యాత్ర పశ్చిమ నియోజకవర్గం కమిటీ అధ్యక్షులు గాదె ఆదిలక్ష్మి మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగాను జిల్లా కార్యదర్శి శ్రీదేవి పాల్గొని స్వతంత్రం వచ్చి దశాబ్దాలు గడిచిన సమాజంలో అత్యధిక కుల మత సామాజిక వర్ణలు భేదాలు పోలేదు, పేదలు నానాటికి పెరుగుతూనే ఉన్నారు. అసమానతల సమాజంలో ముందుకు పోతున్నామన్నారు. నేడు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లో ప్రజలు కొట్టుమిట్టాలాడుతుంటే దేశ నాయకులు పాలకులు మాత్రం కుల మతాంతర చిచ్చులు పెడుతూనే ఉన్నారు. ఈ రకమైన వైఖరి వలన సాధారణంగా సామాజిక కలయికకు ప్రజల దూరం అవుతున్నారు. నేటి సమాజంలోని అనేక రూపాలుగాను హిందూ ముస్లిం క్రిస్టియన్ అనే భేదాలను చూపిస్తూ వారి స్థలాలను వర్క్ బోర్డు పేరుతోనే పాలకులు కబ్జా చేయాలని చేయాలని అనేక రూపాలుగా కుల మత భేదాలను పెంచుతూనారు. అనేక మోతాదుల్లో డబ్బులు ప్రభుత్వానికి చెల్లిస్తున్నారు జనరల్ సర్వీస్ టాక్స్ పేరుతోనే జిఎస్టి పేరుతో ప్రజల్ని అనేక కోణాలు కేంద్ర ప్రభుత్వం దోపిడీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలోని నగర కమిటీ సభ్యులు విక్రమ్ లక్ష్మీ, కె.వెంకటరత్నం, విజయలక్ష్మి, రమా, ఇతర స్థానిక మహిళలు పాల్గొన్నారు.

27న ఆశ వర్కర్ల సదస్సును జయప్రదం చేయాలి

మాట్లాడుతున్న కమల

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ ఆశా వర్కర్ల వెస్ట్ సిటీ కమిటీ సమావేశం, స్థానిక విజయవాడ వెస్ట్ సిటీ సిఐటియు కార్యాలయంలో టి.హవేలీ కుమారి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కమలా మాట్లాడుతూ, పార్లమెంటు సమావేశాలు సందర్భంగా పార్లమెంట్లో, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి, జేపీ నడ్డా ప్రకటించిన ఆశ వర్కర్ల వేతనాలు పెంపును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, మే 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఆశ వర్కర్లు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 12వ తేదీన ఢిల్లీలో జరిగిన ఆశా వర్కర్స్ అండ్ ఫెసిలిటేటర్ల సమైఖ్య జాతీయ సెమినార్ కర్తవ్యాల అమలుకు 27న ఉదయం 10 గంటలకు, విజయవాడ బందర్ రోడ్డు, రాఘవయ్య పార్క్ ఎదురుగా గల బాలోత్సవ భవన్‌లో రాష్ట్ర సెమినార్ జరుగుతుందని ఆమె అన్నారు. ఈ సెమినార్‌లో 'ఆశ వర్కర్లు సాధించిన విజయాలు ఎదుర్కొంటున్న సవాళ్లు' అనే అంశంపై, ఇతర కీలక సమస్యలపై చర్చించి భవిష్యత్ కర్తవ్యాలు రూపొందిస్తారని అన్నారు. సిఐటియు వెస్ట్ సిటీ కార్యదర్శి ఈ.వి.నారాయణ పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ కార్మిక వర్గ దినోత్సవం రోజు జెండావిష్కరణలు, మేడే సాంస్కతిక ,సేవా కార్యక్రమాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో విజయవాడ వెస్ట్ సిటీ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్.హేమ, మస్తానమ్మ, కుమారి, వరలక్ష్మి, ఎస్‌డి గౌసియా కె.అరుణ, వి.సుజాత పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల నిరసనలు

ఇబ్రహీంపట్నంలో నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు

నందిగామలో నిరసన తెలుపుతున్న దృశ్యం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా పిలుపులో భాగంగా కొండపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి ఎం.మహేష్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ఎపిసిఒఎస్ కొనసాగించాలని అన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికులకు జీవో 36 ప్రకారం జీతాలు పెంచాలని కోరారు. మున్సిపల్ కార్మికులలో రిటైర్డ్ అయిన కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నందిగామ అధ్యక్షులు బి.అప్పారావు, కార్యదర్శి జి.సురేష్, ఉపాధ్యక్షులు దేవుళ్ళ,రమణ, సూరి బాబు, సహాయ కార్యదర్శులు కృష్ణ, నవీన్, లక్ష్మణ రావు, రాజు కార్మికులు పాల్గొన్నారు. **నందిగామ :** నందిగామలో మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా పిలుపులో భాగంగా నందిగామ మున్సిపల్ కార్యాలయం వద్ద మంగళవారం పారిశుధ్య కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, కార్మికులందరికీ సంక్షేమ పథకాల అమలు చేయాలని కోరారు. రిటైర్డ్ అయిన స్థానంలో వారి కుటుంబ సభ్యులకి ఉద్యోగం కల్పించాలని, కార్మికులందరూ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నందిగామ అధ్యక్షులు సలికేటి నరేష్, మాణిక్యం, నాగరాజు, సతీష్, రూత్తమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు ఫుట్‌పాత్‌లు నిర్మించాలి : టిపిఎ

మాట్లాడుతున్న ఆంజనేయులు

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ నగరంలో పాదచారుల కోసం ఫుట్ పాత్‌లు నిర్మించడంతో పాటు అవి ఆక్రమణలకు గురికాకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని టాక్స్ పేయర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎంవి ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఈ మేరకు విజయవాడ నగర కమీషనర్ ధ్యానచంద్రకు నగరంలో ఉన్న ట్రాఫిక్ కష్టాలు- వాటి పరిష్కారంపై టాక్స్‌పేయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెమోరాండాన్ని అందజేసిన విషయాలపై స్థానిక బెల్లపు శోభనాద్రి గ్రంథాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆంజనేయులు మాట్లాడారు.రోడ్ల పక్కన ప్రయాణికులు, జనం నడవటానికి ఫుట్‌పాత్‌ల సదుపాయం లేదని, ఒక వేళా అక్కడక్కడా ఉన్నా కానీ అవి పూర్తిగా ఆక్రమణలకు గురిఅయ్యాయని అన్నారు. పెరిగిన వాహనాలు, జనం రద్దీ కారణంగా రోజు రోజుకు నగర వాసులకు ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాలను పలుసార్లు అధికారుల దృష్టికి తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు. రాజధానికి సమీపంలో ఉన్న విజయవాడ నగరంలో ట్రాఫిక్ పరిస్థితి ఆందోళన కరంగా తయారైందని అన్నారు. ఫుట్‌పాత్‌లు లేకపోవటం వలన, అటు వాహనదారులు, ఇటు పాదచారులు నగరంలో ప్రాణాలు అరచేత పట్టుకొని ప్రయాణించవలసి వస్తుందన్నారు. ఈ ప్రమాదకర పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని నగరంలో తక్షణమే ఫుట్‌పాత్‌లు నిర్మించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పౌరసంక్షేమ సంఘం నాయకులు ఎ పున్నారావు, టాక్స్‌పేయర్స్ అసోసియేషన్ ట్రెజరర్ విఎస్ రామరాజు పాల్గొన్నారు.

కందుకూరి పురస్కారానికి శామనపూడి ఎంపిక

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు గారి 177వ జయంతి పురస్కరించుకుని ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం కళాకారులకు ఇచ్చే శ్రీ కందుకూరి విశిష్ట పురస్కారానికి ఎన్ టి ఆర్ జిల్లా నుంచి డాక్టర్ శామనపూడి వెంకటేశ్వరరావు ఎంపికయ్యారని కొత్తపేట ఎస్ కే పి వి హిందూ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కంచర్ల శ్రీనివాసరావు మంగళవారం చెప్పారు. బుధవారం తుమ్మలి పల్లి కళాక్షేత్రంలో జరిగే అవార్డుల ప్రధాన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య మంత్రి చేతుల మీదుగా వెంకటేశ్వరరావు అందుకోనున్నారని తెలిపారు.

దుర్గమ్మకు బంగారు ఆభరణం సమర్పణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ కనక దుర్గమ్మకు లండన్‌లో స్థిరపడిన తెలుగు కుటుంబానికి చెందిన వి.సీతారామిరెడ్డి పేరిట 30.500 మిల్లీ గ్రాముల బంగారు నక్లెస్‌ను వారి కుటుంబ సభ్యులు మంగళవారం సమర్పించారు. దాత కుటుంబ సభ్యులు దేవస్థానానికి విచ్చేసి ఆభరణం అందించారు. ఈ సందర్భంగా దాత కుటుంబీకులకు దర్శనం, ఆశీర్వచనం ఏర్పాటు చేసి, చిత్రపటం, ప్రసాదాలను దేవస్థానం నుండి అందించారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - గంపలగూడెం : వేసవి దృష్ట్యా బాటసారులకు మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు సమరసత ఫౌండేషన్ ప్రతినిధి వనమా సుజాత తెలిపారు. మే నెల చివరి వరకు ఈ పంపిణీ కొనసాగుతుందని ఆమె తెలిపారు. దాతల సహకారంతో ఈ పంపిణీ చేస్తున్నట్లు వివరించారు.

నేడు ప్రజాదర్బార్

ప్రజాశక్తి - వత్సవాయి : మండల కేంద్రమైన పెనుగంచిప్రోలు బుధవారం ఉదయం 10 గంటలకు సినిమా హాల్ దగ్గర జమ్మి చెట్టు రామాలయ ఫంక్షన్ హాల్ నందు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టిడిపి మండల అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంఎల్‌ఏ శ్రీరామ్ రాజగోపాల్ అర్జీలు స్వీకరిస్తారని ప్రజలు ప్రజా దర్బార్‌ను వినియోగించుకోవాలని సూచించారు.

కొండముచ్చులు హల్‌చల్

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడులో కొండముచ్చుల బాధతో గ్రామ ప్రజలు అల్లాడిపోతున్నారు. ఈ కొండముచ్చులు ఒంటరిగా ఉన్న ఆడవాళ్ళ మీద, చిన్న పిల్లల మీద దాడికి చేస్తున్నాయి. మహిళలు కిరాణా షాపులకు, హోటల్‌కు విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటే కొండముచ్చులు దాడులు చేస్తాయని భయాందోళనకు గురవుతున్నారు. వృద్ధులు సైతం ఇంట్లో నుంచి బయటికి రాకుండా అంటున్నారు. ఒంటరిగా ఉన్న వారిపై ఎక్కడ ఎప్పుడు దాడి చేస్తాయోనని ఆందోళన చెందుతున్నారు. గతంలో ఎన్నో సార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని, ఇప్పటికైనా ఈ సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

కృష్ణాజిల్లాలో పని చేయడం అదృష్టం

జడ్జి అరుణ సారికను సత్కరిస్తున్న న్యాయవాదులు

వీడ్కోలు సభలో జడ్జి అరుణ సారిక

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: ఎంతో పురాతనమైన కృష్ణాజిల్లా కోర్టులో మూడు సంవత్సరాలు పని చేయటం తన అదృష్టంగా భావిస్తున్నట్లు కృష్ణాజిల్లా జడ్జి ఎస్.అరుణ సారిక అన్నారు. మచిలీపట్నం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బదిలీపై చిత్తూరు జిల్లా జడ్జిగా వెళ్తున్న కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక, విశాఖపట్నం జిల్లా జడ్జిగా బదిలీ అయిన కృష్ణాజిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జి చిన్నంశెట్టి రాజు, కృష్ణాజిల్లా పదో అదనపు జిల్లా జడ్జి సరికొండ చిన్నబాబుకు బార్ అసోసియేషన్ హాల్లో మంగళవారం ఘనంగా వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఈ సభలో జిల్లా జడ్జి అరుణ సారిక మాట్లాడుతూ మచిలీపట్నంలో ఎంతో అనుభవం కలిగిన కలిగిన న్యాయవాదులు ఉన్నారని, ఎందరో న్యాయమూర్తులుగా ఎదిగారని అన్నారు. తన పదవీ కాలంలో కేసులు పరిష్కారం కోసం కృషి చేసిన సభ్యులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. మొదటి అదనపు జిల్లా జడ్జి చిన్నంశెట్టి రాజు మాట్లాడుతూ తన 27 సంవత్సరాల సర్వీసులో 14 సంవత్సరాలు కృష్ణాజిల్లాలో వివిధ హోదాల్లో న్యాయమూర్తిగా పని చేయడం జరిగిందని తెలిపారు. పదో అదనపు జిల్లా జడ్జి సరికొండ చినబాబు మాట్లాడుతూ జూనియర్ న్యాయవాదులు మారుతున్న న్యాయ వ్యవస్థ ప్రక్రియకు అనుగుణంగా తమ వృత్తిని కొనసాగించాలని, సత్వర కేసులు పరిష్కారం కోసం అందరూ కృషి చేయాలని అన్నారు. మచిలీపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు బూరగడ్డ అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సన్మాన సభలో న్యాయమూర్తులు ముగ్గురిని మచిలీపట్నం బార్ అసోసియేషన్ తరుపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పరసా మధుసూదనరావు, ఎ.సత్యనారాయణ, సిరివిశెట్టి రంగనాథ్, సింగలూరి శాంతి ప్రసాద్, మహమ్మద్ రఫీ, మాజీ ప్రభుత్వ న్యాయవాది అజ్మతునిసా, కొండపల్లి వేణు, బార్ అసోసియేషన్ కార్యదర్శి సాయిబాబు పాల్గొన్నారు. మచిలీపట్నం బార్ అసోసియేషన్ సభ్యుడు లంకిశెట్టి సాయి ఫణి సంతోష్ ఇటీవల అమెరికాలో మాస్టర్ ఆఫ్ లా పూర్తి చేసుకున్న సందర్భంగా మచిలీపట్నం బార్ అసోసియేషన్ తరపున సన్మానించారు.

17న అవనిగడ్డలో జాబ్‌మేళా

ప్రజాశక్తి -కలెక్టరేట్ (కృష్ణా)

నైపుణ్యాల అభివృద్ధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు ఈ నెల 17న గురువారం అవనిగడ్డలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డి కె. బాలాజీ ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో, హెటిరో ల్యాబ్స్ లిమిటెడ్,ఇన్నోవ్ సోర్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్,వై ఎస్ కె ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్, బజాజ్ ఫిన్సర్వ్, కెఎల్ గ్రూప్, సుధీర్ టింబర్స్ ప్రైవేట్ లిమిటెడ్, టెక్నోటాస్క్ బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, మోహన్ స్పింటెక్స్ ఇండియా లిమిటెడ్, పేటిఎమ్, వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని ఉపాధి అధికారి/డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డి. విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి పి.నరేష్ కుమార్ తెలిపారు. ఈ కంపెనీ లలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, డిగ్రీ మరియు పీజి పూర్తిచేసిన 18 నుండి 30 సంవత్సరాల లోపు యువత అర్హులని, ఎంపిక అయిన వారికి ఆసక్తికర వేతనముతో పాటు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, ఏప్రిల్ 17న నిర్వహించబోయే జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు https://naipunyam.ap.gov.in/user-registration లింక్ నందు తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయ్యి, సదరు జాబ్ మేళాకు రెజ్యూమె లతో లేదా బయోడేటాతో పాటు ఆధార్, పాన్ ,మరియు సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని, మరిన్ని వివరాలకు 63006 18985, 79955 34572 నెంబర్లను సంప్రదించాలన్నారు.

ఇంటర్ విద్యార్థులకు సన్మానం

ప్రజాశక్తి-గన్నవరం: కృషి, పట్టుదల ఉంటే ఉత్తమ ర్యాంకులు సాధించడం సాధ్యమని వికేఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు అన్నారు. ఇంటర్మీడియట్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థుల అభినందన కార్యక్రమం మంగళవారం కళాశాలలో జరిగింది. తల్లిదండ్రుల సమక్షంలో టాపర్లుగా నిలిచిన 30 మంది విద్యార్థులను ఘనంగా సత్కరించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ విజయవాడ ఏలూరు మధ్యలో ఉన్న ఏకైక ప్రభుత్వ ఎయిడెడ్ కళాశాల వీకేఆర్ కళాశాల అని చెప్పారు. ఈ కళాశాలలో ఇంటర్మీడియట్‌తో పాటు డిగ్రీ విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించడం, జాబ్ పొందేలా తయారు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు తేజా కుమారి, ప్రమీల, దుర్గ భవాని, క్రాంతి, ఉషశ్రీ, జాషువా, చిన్నారి, ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ప్రభుత్వమే మినుములు కొనాలి

మాట్లాడుతున్న సాంబశివరావు

ప్రజాశక్తి-గన్నవరం: ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు తెరిచి మినుము క్వింటాలు పదివేల రూపాయలకు కొనుగోలు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు సూరగాని సాంబశివరావు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సంఘ కార్యాలయంలో మండల స్థాయి సమావేశం జరిగింది. కొలుసు శ్రీమన్నారాయణ అధ్యక్షత వహించారు. సాంబశివరావు మాట్లాడుతూ ప్రస్తుతం మినుము కొనుగోలు చేసే నాథుడు లేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, చేసిన అప్పులు తీర్చే మార్గం లేక కౌలు రైతుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. పేద రైతులు పంటను అమ్ముకునేందుకు ఎదురుచూస్తున్నారని చెప్పారు. కమిషన్ వ్యాపారులు క్వింటా 7000 లకు కొనుగోలు చేస్తామని అంటున్నారని, అరేటుకు అమ్మితే రైతులు నష్టపోతారన్నారు. అందువలన ప్రభుత్వం క్వింటాకు రూ.10 వేలు చెల్లించి కొనుగోలు చేసి రైతును ఆదుకోవాలన్నారు. మినుము పంటను తెగుళ్ల దాడి నుంచి కాపాడేందుకు వేల రూపాయలు అప్పులు చేసి పురుగుమందులు కొట్టిన పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మినుము కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను, కౌలుదారులను ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు అవుటపల్లి సాంబయ్య, నక్క రామారావు, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దష్టి సారించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.మంగళవారం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆధ్వర్యంలో రెవెన్యూ సమస్యలపై జిల్లా స్థాయి కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా భూముల అలినేషన్, 22 ఏ లో ఉన్న ప్రైవేటు భూములు, భూముల అసైన్మెంట్, ఇనాం భూములు, ఆర్ ఓ ఆర్ అండ్ వెబ్లాండ్, రిసర్వే, నీటి పన్ను తదితర రెవెన్యూ అంశాలలో తలెత్తుతున్న సమస్యలను చర్చించి జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యశాలలో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కే చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాపై వాదోపవాదనలు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్

వేసవి సీజన్లో మచిలీపట్నం నగర ప్రజలకు నిరాటంకంగా తాగునీరు అందించే ప్రణాళికపై మంగళవారం జరిగిన మచిలీపట్నం నగరపాలక సంస్థ అత్యవసర సమావేశం కార్పొరేటర్ల వాదప్రతివాదనలతో దద్దరిల్లింది. మున్సిపల్ మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ అధ్యక్షతన సమావేశం ప్రారంభం కాగా కమిషనర్ చోడే వీర వెంకట సత్య బాపిరాజు బందరు పట్టణంలో మంచినీటి సరఫరాకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. నగరపాలక సంస్థలో మెజారిటీ కార్పొరేటర్లు వారి డివిజన్లో ఏం జరుగుతుందో కూడా తెలియని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. బందరులో మంచినీళ్ల రోజు విడిచి రోజు ఉదయం 6 నుంచి 7 గంటల మధ్య సరఫరా చేస్తున్నారని, ఒక్కోసారి ఆ సమయంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారని, 41వ డివిజన్లో మాత్రం కరెంటు సరఫరా ఉంచి మోటార్ల ద్వారా మంచినీరు సరఫరా చేయడానికి ఎవరి అండదండలు ఉన్నాయో తేల్చాలని 49వ డివిజన్ కార్పొరేటర్ పల్లి శేఖర్ మున్సిపల్ కమిషనర్‌ను ప్రశ్నించారు. చేతిపంపుల మరమ్మతుకు మచిలీపట్నంలోని మూడు జోన్లకు సంబంధించి రూ.15 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు కమిషనర్ వివరించగా, ఖర్చుల వివరాలపై చర్చించాలని వైసిపి కార్పొరేటర్లు పట్టుబట్టారు. 14వ డివిజన్ కార్పొరేటర్ జవహర్లాల్ నెహ్రూ మాట్లాడుతూ గత పది నెలల నుంచి చేసిన ఖర్చులు, తదితర విషయాలు కనీసం మేయర్‌కు కూడా తెలియకుండా మున్సిపల్ కమిషనర్ అన్ని వ్యవస్థలను నిర్వహిస్తుండటంపై విజిలెన్స్ ఎంక్వయిరీకి తాను డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన టిడిపి కార్పొరేటర్ సమత కీర్తి గత నాలుగేళ్లలో జరిగిన పనులపై కూడా విచారించాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్లు

మాట్లాడుతున్న ఆచార్య రాంజీ

కృష్ణా వర్సిటీలో ఉపాధి అవకాశాలపై శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: ఏప్రిల్ 15నుండి 17వ తేదీ వరకు మూడు రోజులపాటు కష్ణా విశ్వవిద్యాలయం లో మైక్రోసాఫ్ట్ సంస్థ ప్రతినిధులచే ఉద్యోగ, ఉపాధి అవకాశాల శిక్షణా తరగతులను ఉపకులపతి ఆచార్య కూన రాంజీ ప్రారంభించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ, మైక్రోసాఫ్ట్ సంస్థతో చేసుకున్న అవగాహనా ఒప్పందంలో భాగంగా మూడు రోజులు ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎంసీఏ, ఎంబీఏ, ఎమ్మెస్సీ ఇతర పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.మైక్రోసాఫ్ట్ సంస్థ ప్రతినిధులు కష్ణ ద్వివేది, సచిన్ చౌహాన్ లతో ఉద్యోగ, ఉపాధి శిక్షణ తరగతులు జరగనున్నాయని చెప్పారు.ఈ మూడు రోజుల శిక్షణ తరగతుల తర్వాత కొన్ని బహుళ జాతి సంస్థలు వర్సిటీలో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేసుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు.కాబట్టి విద్యార్థులు కావాల్సిన మెళకువలు నేర్చుకొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకావాలన్నారు.ఇది వరకు కూడా శిక్షణా తరగతులు జరిగినా ఇకపై తరచుగా జావా, పైతాన్ వంటి కోడింగ్ తరగతులు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. తెలియచేశారు.ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, ఇంజనీరింగ్ కళాశాల డీన్ ఆచార్య వైకె సుందర కష్ణ, ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ విజయకుమారి, డాక్టర్ ఎం బాబురెడ్డి పాల్గొన్నారు.

గుణశ్రీకి అభినందన

ప్రజాశక్తి-చల్లపల్లి: పేదరికంతో పాటు ఇతర అనేక వ్యతిరేక పరిస్థితులను అధిగమిస్తూ చదువుల్లో ప్రతిభ చూపి అత్యధిక మార్కులు సాధిస్తున్న విద్యార్థులు ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీలకు బ్రాండ్ అంబాసిడర్లుగా ఉంటున్నారని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్‌బాబు అన్నారు. మండల పరిధిలోని పురిటిగడ్డ జడ్పీ హైస్కూల్ ప్లస్ లో ఇంటర్ బైపీసీలో 904 మార్కులు సాధించిన కేతరాజు గుణశ్రీని స్కూల్లో మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు బి.నాగలక్ష్మి, గుణశ్రీ తండ్రి కేతరాజు పృధ్వి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన

ప్రజాశక్తి-తోట్లవల్లూరు: గరికపర్రు అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం పోషన్ పక్వాడ్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. సూపర్వైజర్ కే.నాగమల్లేశ్వరి పాల్గొని పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలని, శిశువులు పుట్టిన తర్వాత వెయ్యి రోజుల్లోపు బలమైన పౌష్టిక ఆహారం తీసుకోవాలని ఆమె తెలిపారు. గరికపర్రు అంగన్వాడి కార్యకర్తలు లావణ్య, రమా, రాధిక, కుమ్మమూరు అంగన్వాడీ కార్యకర్తలు పి. కనకదుర్గ, వి. విజయలక్ష్మి పాల్గొన్నారు.

పమిడిముక్కల: గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారం అందించాలని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అంగన్వాడి సూపర్వైజర్ మన్నే ఝాన్సీ రాణి అన్నారు మంగళవారం కృష్ణాపురం పంచాయతీ పరిధిలో దేశన్నపాలెంలో పౌష్టికాహార దినోత్సవం కార్యక్రమం జరిగింది. వెయ్యిం ోజుల కార్యక్రమంలో భాగంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పరిసరాలు ఆకుకూరలు పెంచాలని అన్నారు విద్యార్థులకు నాణ్యమైన ఆహారం విద్య అందించాలని ఆటపాటలతో కూడిన విద్యను అందించాలని ఆమె అన్నారు.

పోషకాహారంపై సదస్సు

ప్రజాశక్తి - వత్సవాయి : బిడ్డ పుట్టిన గంటలోపే పాలు తాగిస్తే వారిలో నిరోధక శక్తి పెరుగుతుందని సెల్లికలు ఐసిడిఎస్ సిడిపిఒఊ లక్ష్మీ భార్గవి అన్నారు. పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు చిలకల్లు సిడిపిఒ లక్ష్మీ భార్గవి ఆదేశాల మేరకు ఐసిడి పిఒ నాగమణి, సూపర్వైజర్ ఉషారాణి ఆధ్వర్యంలో అనిగండ్లపాడులోని అంగన్వాడీ కేంద్రంలోని ఏడో పౌష్టిక ఆహారం వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు పోషక ట్రాకర్ యాప్‌లో కుటుంబాలు సభ్యులు తమకు తాము నమోదు చేయించుకునేలా వివరించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా ఆయుర్వేదిక్ డాక్టర్ ప్రియదర్శిని మాట్లాడుతూ ఖనిజ లవణాలు మాంసకృత్తులు, పప్పులు, ఆకుకూరలు, మామిడి పండ్లు, నిమ్మకాయలు, మామిడి కాయలు, ఉసిరికాయల్లో విటమిన్ సి ఎక్కువగా ఉంటుందని తెలిపారు. గర్భిణులు తేలికపనులు చేసుకోవాలని నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌కెలు, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు అంగన్వాడీ కార్యకర్తలు, లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పౌష్టికాహార పక్షోత్సవాలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : చిల్లకల్లు ఐసిడిఎస్ సిడిపిఒ లక్ష్మీ భార్గవి ఆదేశాల మేరకు మండలంలోని వేదాద్రి గ్రామంలో సూపర్ వైజర్ కె.సువర్ణ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సవాల్లో భాగంగా 8వ రోజు మంగళవారం పోషణ ట్రాకర్ యాప్‌లో యంగ్ ఇండియా బి యంగ్ జనరేషన్ అనే నినాదంతో విహెచ్ఎస్ఎస్‌డి సమయంలో లబ్దిదారుల నమోదు, ఫోన్ నెంబర్, ఒటిపి ద్వారా తామే స్వయంగా యాప్‌లో రిజిస్ట్రేషన్, వలసలు కావడం గురించి తెలిపారు. వేదాద్రి ప్రభుత్వ ఆయుర్వేద డాక్టర్ విష్ణువర్ధన్ ముఖ్య అతిథిగా హాజరై లబ్దిదారుల మాడ్యూల్ ప్రయోజనాలు, ఆహార, ఆరోగ్య సంరక్షణ నియమాలు, మానసిక ప్రశాంతత, యోగా గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఈశ్వరమ్మ, వెంకటనర్సమ్మ, లక్ష్మీత్రివేణి, ఎమ్ఎల్ హెచ్పి గ్రీష్మ, యోగా ఇన్స్ట్రక్టర్ అశ్విని, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్యాస్ ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి - విస్సన్నపేట : అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా విసన్నపేట మండలం స్థానిక అగ్నిమాపక కార్యాలయ సిబ్బంది మంగళవారం స్థానిక లలితా సూపర్ మార్కెట్ ఆవరణంలో కుమార్ కోచింగ్ సెంటర్ విద్యార్థులతో కలిసి గ్యాస్ సిలిండర్ ప్రమాదంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలకు వంటగ్యాస్ విఫలం వల్ల సంభవించే మంటలను ఎలా ఆర్పాలి ప్రమాదం జరగకుండా ఎలా ఎదుర్కోవాలి అనే దానిపై సమస్యను సమర్థవంతంగా ఎలా ఎదుర్కోవాలని అగ్నిమాపక సిబ్బంది నేరుగా చేసి చూపించారు. అక్కడ ఉన్న మహిళలతో విద్యార్థినులతో కూడా చేయించారు. ప్రమాదం సంభవించినప్పుడు ధైర్యంగా ఎదుర్కోవాలని తెలిపారు. అనంతరం అక్కడ ఉన్న లలిత సూపర్ మార్కెట్ సిబ్బందికి కుమార్ కోసం సెంటర్ విద్యార్థినీ విద్యార్థులకు, స్థానిక బస్టాండ్‌లో సిబ్బందికి ప్రయాణికులకు అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్యలు గురించిన వివరణ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, లలితా సూపర్ మార్కెట్ సిబ్బంది కుమార్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు పాల్గొన్నారు.

కంచికచర్ల : అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా రెండో రోజు మంగళవారం కంచికచర్ల ఫైర్ స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో అగ్ని ప్లమాదాల నివారణపై అవగాహన కల్పించారు. స్థానిక, జుజ్జూరు రోడ్డులో బస్టాండ్‌లో, జాతీయ రహదారిపై సినిమా హాల్‌లో ఆల్పాలో, అగ్ని మాపక గోడ పత్రిక, కరపత్రిక పంచడమే కాకుండా ప్రజలకు, యాజమాన్యానికి అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ముఖ్యంగా మహిళలు వంటగదిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. ఆర్‌టిసి బస్టాండ్, సినిమాహాల్, అల్పాలలో ఫైర్‌కు సంబంధించిన జాగ్రత్తలు ఎప్పటికప్పుడు తీసుకోవాలని తెలిపారు. జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న కూరగాయల షాపులు, చిల్లర దుకాణాలు దారులకు, వివిధ షాపులు యాజమానులకు అగ్నిప్రమాదం జరిగితే ముందుస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వారికి అవగాహన కల్పించారు. ఫైర్ జరిగినప్పుడు ముందుస్తు జాగ్రత్తలు తీసుకున్న వెంటనే ఫైర్ స్టేషన్‌కు ఫోన్ చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ టి.శ్రీనివాసరావు, సిబ్బంది కె.ప్రవీణ్ కుమార్, కె.జయరాం, జి.శేఖర్‌బాబు, ఎం.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కార్మికుల నిరసనలు

ఎ.కొండూరులో నిరసన తెలుపుతున్న ఉపాధి కార్మికులు

విస్సన్నపేటలో

ప్రజాశక్తి - ఏ. కొండూరు : 13 వారాలుగా పని చేసినా ఉపాధి డబ్బులు రాకపోవడంతో ఉపాధి కార్మికులు మంగళవారం పనిచేసే ప్రదేశంలోనే నిరసన తెలిపారు. ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా చలనం లేకపోవడంతో ఎర్రటి ఎండలో ఖాళీ గిన్నెలతో ప్రభుత్వానికి నిరసన తెలిపినట్లు ఈ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పానం ఆనందరావు తెలిపారు. మండలంలోని రామచంద్రపురం గ్రామంలో ఉపాధి కూలీలకు డబ్బులు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పని చేపిస్తున్నారే గాని డబ్బులు మాత్రం ఇవ్వట్లేదని, పనిచేసి ఇంటికి వెళితే కనీసం నిత్యావసర సరుకులు కూరగాయలు కొందామన్న చేతిలో చిల్లి గవ్వకూడా లేదని కార్మికులు వారి సమస్యను వివరించారు. ఈ కార్యక్రమంలో మేటు విజయలక్ష్మి, గవ్వల పల్లి రాధాకష్ణ, తుళ్లూరు పుల్లారావు, చంద్రంపాడు జమలయ్య, మరీదు పుల్లారావు, ఎస్. కె శుభాభి తాతా రమాదేవి ఎం.లక్ష్మి ఉపాధి కూలీలు పాల్గొన్నారు

విస్సన్నపేట : విస్సన్నపేట మండలం వేమిరెడ్డిపల్లి శివారు సత్తెనగూడెం గ్రామంలో ఉపాధి కార్మికుల పని ప్రాంతంలో మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు విస్సంపల్లి నాగరాజు పర్యటించి వారి కనీస అవసరాలు రావాల్సిన ఉపాధి బకాయిల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం 2025 మార్చి నాటికి నాలుగు కోట్ల రూపాయలు ఉపాధి హామీ బకాయిలు ఉన్నాయని గత ప్రభుత్వంలో, ఈ ప్రభుత్వంలో 12 వారాలు కూలీల వేతనాలు బకాయిలు రావాల్సి ఉందని అన్నారు. కాని ప్రభుత్వం వేతనాలు చెల్లించకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. ఈ నెలలోనే ఉగాది, శ్రీరామనామి, గుడ్ ఫ్రైడే ఈస్టర్ ఇలాంటి పండగలున్న ఉపాధి కార్మికులకు పండగే లేదన్నారు. ప్రభుత్వం ఈ ఉపాధి హామీ కూలీల బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వసంత

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూనే ఉంటానని స్థానిక ఎంఎల్ఎ వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. మండలంలోని పుల్లూరు గ్రామంలో రూ.58 లక్షలతో నిర్మించిన సిమెంట్ రహదారులు, చంద్రగూడెంలో రూ.52 లక్షలతో పూర్తయిన సిసి రోడ్లను, మైలవరం నుండి అనంతవరం వరకు రూ.2 కోట్లతో పూర్తయిన ఆర్అండ్‌బి బీటీ రహదారిని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఇంకా మిగిలి ఉన్న రహదారుల అభివృద్ధికి త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని అన్నారు. ఇబ్రహీంపట్నంలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించిందని అన్నారు. రాజధాని అమరావతి అభివృద్ధితో మన ప్రాంతంలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఆర్థిక సాయాన్ని ఎంఎల్ఎ వసంత అందజేశారు. మండలంలోని పుల్లూరు, చంద్రగూడెం, అనంతవరం గ్రామాల్లోని లబ్ధిదారులైన 22 మందికి మంజూరైన రూ17,50,909లు చెక్కుల రూపంలో అందజేశారు. అనంతరం పొందుగుల గ్రామంలో నీటి కుంట ఏర్పాటు పనులను ప్రారంభించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పొలాల్లో సమీకత నీటి కుంటలు ఏర్పాటు చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. చిలుకూరు వారి గూడెం గ్రామంలో సబ్సిడీపై రైతులకు మంజూరు చేసిన వ్యవసాయంత్ర పరికరాలను లబ్ధిదారులకు అందజేశారు. గోకులం షెడ్లను ప్రారంభించారు.

అంబేద్కర్‌కు నివాళి

మొగల్రాజపురంలో మాట్లాడుతున్న అంద్ర మాల్యాద్రి

విజయవాడ : ఎస్ఆర్ఆర్ డిగ్రీ కాలేజీలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాచవరం వాకర్స్ అసోషియేషన్, కెవిపిఎస్, అంబేద్కర్ ఉద్యోగ సంక్షేమ సంఘం సభ్యులు నివాళులర్పించారు. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఐఎఎస్ కె.విజయ్ కుమార్ హాజరయ్యారు. మరో అతిథిగా కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్రమాల్యాద్రి, రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.నటరాజు, ఎస్ఆర్ఆర్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్స్ ఎం.రాజారావు, బి.జాన్‌రత్నం, ఎం.జగన్మోహన్ రావు, బి.శేఖర్, వాకర్స్ అసోషియేషన్ అధ్యక్షులు సుబ్బారావు, రాఘవులు, జి.అమృతరావు, జగదీష్, పిజికల్ డైరెక్టర్ క్రిష్టఫర్ తదితరులు పాల్గొన్నారు. విజయ కుమార్, అంద్రమాల్యాద్రి, రాజారావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు.

ఎస్ఆర్ఆర్ కళాశాలలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

అంబేద్కర్, గుండిమెడ ఏసుదాసుకు నివాళి

7వ డివిజన్ మొగల్రాజపురం బందుల దొడ్డి సెంటర్‌లో.అంబేద్కర్ జయంతి, కెవిపిఎస్ నగర ప్రథమ అధ్యక్షులు, ట్రేడ్ యూనియన్ నాయకులు గుండిమెడ ఏసుదాసు 18వ వర్ధంతి సందర్భంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి అంబేద్కర్ చిత్రపటానికి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోటా కళ్యాణ్ గుండిమెడ ఏసుదాసు చిత్రపటానికి నివాళులర్పించారు. మాల్యాద్రి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.విజయ ప్రకాష్, విజయవాడ బార్ అసోసియేషన్ అడ్వకేట్ నామాల కోటేశ్వరావు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు గుండిమెడ క్రాంతికుమార్ మాట్లాడారు. కెవిపిఎస్ తూర్పు సిటీ అధ్యక్షుడు శ్యాంబాబు, సిపిఎం తూర్పు సిటీ కమిటీ సభ్యులు పి.స్టాలిన్, 104 యూనియన్ నాయకులు రతన్ రాజు మాట్లాడారు. సిపిఎం సీనియర్ నాయకులు మురహరి అధ్యక్షత వహించారు. కెవిపిఎస్ నాయకులు విజయ్, గంగాధర్, కోటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

వేపల వాగు బ్రిడ్జి వద్ద విద్యుత్ స్తంభం ఏర్పాటు

ప్రజాశక్తి జగ్గయ్యపేట: పట్టణంలోని ఐదవ వార్డు వేపల వాగు బ్రిడ్జివద్ద నిత్యం ట్రాఫిక్ రాకపోకలు ఎక్కువగా ఉండే ఈ రోడ్డులో కరెంటు వైర్లు కిందికి వేలాడి ఉండటం ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాన్ని తొలగించి నూతన పోల్ మంగళవారం ఏర్పాటు చేశారు. గత కొన్ని నెలలుగా కరెంటు వైర్లు త్రీఫేస్ లైన్ల కిందికి ఎల్లాడుతూ భారీ వాహనాలు వచ్చినప్పుడు రాసుకొని మంటలు ఏర్పడి ఇబ్బందికరంగా ప్రమాదకరంగా ఉందని ఐదవ వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ వట్టె మనోహర్ విద్యుత్ శాఖ ఏడి కి ఫిర్యాదు చేశారు. దీనితో విద్యుత్ సిబ్బంది నూతన పోల్ ను సామాగ్రి వైర్లు ఏర్పాటు చేసి 9 మీటర్స్ హైట్ ఉండే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది కావున దీర్ఘకాల సమస్యను కరెంటు ఏడి సహ కారంతో పూర్తి చేసినందుకు కౌన్సిలర్ మనో హర్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

పాఠశాలకు కంప్యూటర్ బహూకరణ

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలం, గానుగపాడు జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలకు రూ.50 వేలు విలువైన కంప్యూటర్‌ను పాఠశాల ఆంగ్ల ఉపాధ్యా యుడు ఎం.రాంప్రదీప్ అందజేశారు. మంగళవారం పాఠశాలలో ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు వి.సాయి రామ్‌కు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యా యులు ఎస్.వి.బి.రాజేంద్ర ప్రసా ద్, ఎస్.రామారావు, డి.సుదర్శన్, ఎం.సాం బశివరావు, ఏ.వెంకటేశ్వర్లు, బి.రాము, వై.ప్రసన్న,ఎం. హరీష్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కాకాని నగర్‌కి చెందిన పెరుమాళ్ళ దుర్గాప్రసాద్‌ను స్థానిక స్వచ్ఛంద సంస్థ కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, జిల్లా ఆర్యవైశ్య సంఘ చీఫ్ ఆర్గనైజర్ కర్లపాటి వెంకట శ్రీనివాసరావు మంగళవారం పరామర్శించారు. కర్లపాటి ట్రస్ట్ ఆర్యవైశ్య సంఘ సభ్యుల సహకారంతో రూ.40 వేలు ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందజేశారు.

బంగారు కుటుంబంపై వెరిఫికేషన్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలములోని తక్కెళ్లపాడు గ్రామ పంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వము ద్వారా బంగారు కుటుంబంలో ఎంపికయిన 112 మంది వెరిఫికేషన్ నిమిత్తం మంగళవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.నితిన్, విస్తరణాధికారి కె.పద్మావతి పర్యటించారు. తక్కెళ్లపాడు గ్రామ సర్పంచ్ కె.శ్రీనివాసరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆర్ చంద్ర శేఖర్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీని ప్రారంభిస్తున్న రాంబాబు

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-గుడివాడ : శ్రీ సాయి నాయి బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో గుండిమెడ రఘు వితరణతో స్థానిక మార్కెట్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని టిడిపి పట్టణ అధ్యక్షులు దింట్యాల రాంబాబు మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ అధ్యక్షులు దేవరపల్లి కోటి, ప్రధాన కార్యదర్శి దుర్గారావు, కోశాధికారి వికతి సత్యం, గౌరవ అధ్యక్షులు పోతురాజు, గౌరవ సలహాదారులు రాఘవయ్య, సభ్యులు పాతూరు నాని, శ్రీకాంత్, మాణిక్యాలరావు, రాముడు, రాఘవులు, మణికంఠ, సింగర్ కష్ణ, మోహన్, కొడాలి నాగేశ్వరావు, త్రినాథ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి-గుడివాడ: శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నందివాడ మండలం, తమిరిశ గ్రామానికి చెందిన పట్నాల తరుణ్, రమ్యశ్రీ దంపతుల కుమార్తె ఆద్యశ్రీ మొదటి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం స్థానిక కెటీఆర్ కాలేజ్ రోడ్‌లోని శిరీష రేహాబిటేషన్ సెంటర్‌లో చిన్నారులకు భోజనవసతి కల్పించారు. ఈ సందర్భంగా హరికుమార్ మాట్లాడుతూ ఆడంబరాలకు పోకుండా మానసిక వికలాంగుల చిన్నారుల మధ్య జరుపుకోవడం మంచి కార్యక్రమమని, ప్రతి ఒక్కరూ పెళ్లి రోజు, పుట్టినరోజులు గాని వద్ధాశ్రమాల్లో గాని వికలాంగుల పాఠశాలలో గాని జరుపుకుని వారిని భోజన వసతి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్నాల సురేష్, పట్నాల సరళ, రెడ్డి శ్రీనివాసరావు, రెడ్డి ఇందుమతి, అలుగోజీ సీతమ్మ, బొగ్గరపు తిరుపతయ్య, జాజుల తాతారావు తదితరులు పాల్గొన్నారు.

ఫరీద్ బాషా పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-గుడివాడ : ఫ్రెండ్స్ ప్రోగ్రెసివ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా ఎన్‌జీవోస్ అసోసియేట్ అధ్యక్షులు షేక్ ఫరీద్ భాష పుట్టినరోజు వేడుకలను మంగళవారం స్థానిక వలివర్తిపాడు రోడ్‌లోని ఆయన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ కొడాలి సోమ సుందరరావు మాట్లాడుతూ ఫరీద్ భాష ల్యాబ్ టెక్నీషియన్‌గా ఎంతగానో నైపుణ్యం కలిగి ఉన్నారన్నారు. పలు ప్రజాసంస్థల్లో తన వంతు బాధ్యత పోషిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నవభారత్ కాధి స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్, ప్రసాద్, గాదె మోహన్ బాబు, తాడిపర్తి శ్రీనివాసరావు, కొడాలి రామ్మోహనరావు, పి రాందేవ్, కె శ్రీనివాసరెడ్డి, రిటైర్డ్ సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు

ప్రజాశక్తి-గుడివాడ

అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం రెండో రోజు స్థానిక ఆర్‌టిసి బస్టాండ్, గ్యారేజ్‌లో విన్యాసాలు, రైల్వేస్టేషన్‌లో రైలులోని ప్రయాణీకులకు కరపత్రాలను పంపిణీ చేశారు. అగ్నిప్రమాదాలను ఎలా నియంత్రించాలో చేసి చూపించారు. అగ్ని ప్రమాదం సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, మెళకువలను వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

తన్వి ఫుడ్స్ ఆధ్వర్యంలో మహిళలకు జాబ్ మేళా

ప్రజాశక్తి-గుడివాడ : నియోజకవర్గ పరిధిలోని యువత, నిరుద్యోగులు, మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రాధాన్యతనిస్తూ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కషి చేస్తున్నారని టిడిపి పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు అన్నారు. మంగళవారం స్థానిక కైకాల కళామందిర్ ప్రాంగణంలో తన్వి ఫుడ్స్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో మహిళలకు జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తన్వి ఫుడ్స్ సంస్థ జనరల్ మేనేజర్ గంగాచారి మాట్లాడుతూ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము విజ్ఞప్తి మేరకు గుడివాడలో 100 మంది వరకు మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో జాబ్ మేళా నిర్వహించినట్లు వెల్లడించారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు మాట్లాడుతూ మహిళలకు ఉపాధి కల్పించాలనే మంచి ఉద్దేశ్యంతో గుడివాడలో జాబ్ మేళా నిర్వహించిన తన్వి సంస్థ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. పలువురు మహిళలకు తన్వి సంస్థ ఉద్యోగాలు ఇస్తున్నట్లు సంస్థ

జాబ్‌మేళాకు హాజరైన మహిళలు

ప్రతినిధులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తన్వి ఫుడ్స్ లిమిటెడ్ ప్రొడక్షన్ హెడ్ బాలాజీ, ఫెసిలిటీస్ మేనేజర్ దుర్గాప్రసాద్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహనరావు, పంద్రజు సాంబశివరావు, సయ్యద్ జబీన్, విశ్వనాధ్, కోడూరి ప్రభు, దేవాది నాగేశ్వరరావు, బూరాడ మధు, 36 వార్డుల పరిధిలోని పలువురు టిడిపి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

పురుషుల ఖోఖో జట్టుకు కాంస్యం

ప్రజాశక్తి-గుడివాడ : మార్చి 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఢిల్లీలో వినయ్ మార్గ్ స్పోర్ట్స్ స్టేడియంలో నిర్వహించిన

ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ ఖోఖో టోర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ పురుషుల టీం కాంస్య పతకాన్ని సాధించినట్లు ఖోఖో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి, అంతర్జాతీయ ఖోఖో రిఫరీ మడకా ప్రసాద్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి ఎం. రాంప్రసాద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా క్రీడాకారుల తరపున స్పెషల్ ఇంక్రిమెంట్ కోసం వినతిపత్రం అందజేయగా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు మడకా తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు కె.హనుమంతరావు, సీనయ్య, ధనాల రాజ్‌కుమార్, వీర్ నాయుడు, క్రీడాకారులు పాల్గొన్నారు.

పన్ను ఎగవేతను అరికట్టాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలో పన్ను ఎగవేతదారులను గుర్తించి పన్ను చెల్లింపు పరిధిలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఆయన కలెక్టరేట్లోని తన చాంబర్లో వాణిజ్య పన్నుల శాఖ అధికారులతో పన్ను ఎగవేతను అరికట్టేందుకు తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పలువురు వ్యాపారులు పన్ను ఎగవేతకు అక్రమ మార్గాలు ఎంచుకుంటున్నారని, జీఎస్టీ నంబరు తీసుకుంటూనే ఏటా ఎంత వ్యాపారం చేస్తున్నారో కచ్చితమైన లెక్కలు చూపకుండా పన్ను ఎగ్గొడుతున్నారని, అట్టి వారిని గుర్తించి పన్ను చెల్లింపు పరిధిలోకి తీసుకురావాలని సూచించారు.పన్ను ఎగవేతదారులను కట్టడి చేయాలంటే అధిక మొత్తంలో జరిగే లావాదేవీలను గుర్తించడం కీలకమని, రూ.40లక్షలకు పైగా జరిగిన లావాదేవీలను గుర్తించేందుకు బ్యాంకుల సహకారం తీసుకొని తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో వాణిజ్య పన్నుల శాఖ విజయవాడ డివిజన్ డిప్యూటీ కమిషనర్ కే పి శైలజ శ్రీ, పెనమలూరు, గుడివాడ, మచిలీపట్నం డివిజన్ల సహాయ కమిషనర్లు చిరంజీవి, రాజ్ కుమార్, వి వెంకటేశ్వరరావు, డిప్యూటీ సహాయ కమిషనర్ తిరుమలయ్య పాల్గొన్నారు.

దాడి చేసిన వారిపై చర్యలు కోరుతూ వినతి

ప్రజాశక్తి-పెదపారుపూడి(గుడివాడ) : పెదపారుపూడి మండల కేంద్రమైన పెదపారుపూడి గ్రామంలో అక్రమంగా మట్టి తవ్వుతున్నారని ఫిర్యాదు చేశానని తనపై గ్రామ సర్పంచ్ భర్త చప్పిడి కిషోర్ వర్గం దాడి చేశారని టిడిపి సీనియర్ నాయకులు పునుగులు వీర వెంకట నాగ బెనర్జీ తెలిపారు. మంగళవారం బెనర్జీ ఆయన నివాసం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ బేతవోలు - పెదపారుపూడి పొలిమేరు డొంక తవ్వటానికి ప్రయత్నం చేస్తున్నారని తెలిసి ముందుగానే ఫిర్యాదు చేయటం జరిగిందన్నారు. అది తవ్వటం వల్ల వర్షాకాలంలో చంద్రయ్య కాలువలో నీళ్లు పొంగి రైతులకు పంట నష్టం జరుగుతుందని తెలియజేశారు. తాను ఫిర్యాదు చేయటంతో శనివారం రాత్రి సెంటర్లో ఒంటరిగా ఉన్న సమయంలో చప్పిడి కిషోర్, చప్పిడి మాణిక్యాలరావు, పీత రతన్ రాజు ఈ ముగ్గురు వ్యక్తులు తనపై దాడికి చేశారన్నారు. అనంతరం భాను మాట్లాడుతూ బెనర్జీపై దాడి చేసిన వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం గ్రామస్తులతో కలిసి తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వటానికి వచ్చిన రైతులపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆర్ఐ శ్రీనివాస్‌పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ ధనలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గారపాటి వీర వెంకట బాబు రావు, గోగినేని పున్నయ్య, పాలడుగు గణేష్, పునుగుల మురళీకృష్ణ, అడుసుమిల్లి శ్రీనివాస్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ (గన్నవరం)

బాపులపాడు మండలం మడిచర్ల, కానుమోలు గ్రామాల్లో మంగళవారం నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్లకు ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ప్రారంభోత్సవాలు జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ ఇటీవల పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు అనే కార్యక్రమం ద్వారా శంకుస్థాపనలు నిర్వహించి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద మడిచర్ల గ్రామంలో రూ 80 లక్షలు అంచనా వ్యయంతో బీటీ అండ్ సిసి రోడ్డు నిర్మాణం చేయడం జరిగిందని, అలాగే రూ 23 లక్షల అంచనా వ్యయంతో కానుమోలు గ్రామం (బీసీ కాలనీ) లో సీసీ రోడ్డు నిర్మాణం చేయడం జరిగిందని, ఈరోజు ఈ రోడ్లను ప్రారంభోత్సవం చేయడం ద్వారా గ్రామ ప్రజలను కలుసుకోవటం చాలా ఆనందంగా ఉందని అన్నారు. కూటమి

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న యార్లగడ్డ

ప్రభుత్వ హయాం లో రహదారుల రూపురేఖలు మారుతున్నాయని అభివద్ధే లక్ష్యంగా పాలన సాగుతుందని తెలిపారు. గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధిగా పనిచేస్తుందని, త్రాగునీరు, సిసి రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం వంటి సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరం కషి చేస్తున్నామని తెలిపారు. అభివద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తుందని అన్నారు.

విద్యతో బంగారు భవిష్యత్తు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: చిన్న వయసులో విద్యాబుద్ధులు నేర్చుకోవడం పై ఆసక్తి తల్లిదండ్రులు ఉపాధ్యాయుల పట్ల గౌరవం తదితర లక్షణాలు అలవర్చుకున్న పిల్లలు భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని మచిలీపట్నం ప్రభుత్వ వైద్యశాల సూపరిండెండెంట్ ఆశాలత పేర్కొన్నారు. మంగళవారం లక్ష్మీ టాకీస్ సెంటర్లోని ఏ న్ కన్వెన్షన్ హాల్లో నెల్లూరు రవీంద్ర భారతి పాఠశాల

వేడుకలను ప్రారంభిస్తున్న ఆశాలత

వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మరో ముఖ్యఅతిథిగా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ పీడియాట్రిక్ వైద్యురాలు గౌరీ పాల్గొన్నారు. మొదటిగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులతో పలు సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు కొన్ని సినిమా పాటలకు నత్య ప్రదర్శన నిర్వహించారు. ఎల్కేజీ విద్యార్థి లితీష్ రాజ్ డాన్స్ ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రవీంద్ర భారతి పాఠశాల సంస్థల డీన్ శ్రీకాంత్ యాదవ్, ప్రధానోపాధ్యాయురాలు సీతామహాలక్ష్మి, మహిళా అధ్యాపకులు శాంత కుమారి,ప్రసన్న,ఉమ, పాఠశాల సూపర్వైజర్ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

ఎఎన్‌ఆర్ విద్యార్థుల పారిశ్రామిక సందర్శన

ప్రజాశక్తి - గుడివాడ : పరిశ్రమలను సందర్శించడం వల్ల ఎంబిఎ విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ వస్తుందని ఎ.ఎన్.ఆర్. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ అన్నారు. మంగళవారం మండవల్లి మండలం, పెరికిగూడెంలోని వెన్నర్ సిరామిక్స్ లిమిటెడ్‌కు పారిశ్రామిక సందర్శనకు విద్యార్థులు వెళ్ళారు. ఈ

సందర్భముగా సీనియర్ మేనేజర్ వేదాంతం శ్రీనివాస్ మాట్లాడుతూ పరిశ్రమల నిర్వహణలో ప్రత్యక్ష జ్ఞానం సంపాదించడం వలన విద్యార్థులు వత్తి నైపుణ్యాలు పెంపొందించు కుంటారన్నారు. వెన్నర్ సిరామిక్స్ లిమిటెడ్ సీనియర్ హెచ్.ఆర్. ఎం.బసవ టైల్స్ తయారీ గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. వెన్నర్ సిరామిక్స్ లిమిటెడ్ లో టైల్స్ లో వివిధ రకాలు తయారు చేయడాన్ని విద్యార్థులు ప్రత్యక్షంగా పరిశీలించారు. అంజని వాళ్ళ స్వంత తయారీ బ్రాండ్ అని, ప్యాకేజింగ్ మరియు అమ్మకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమములో కళాశాల ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కె. ప్రసాద్, కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కె.ఎస్.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్. పద్మజ, ఎం.బి.ఎ. విభాగాధిపతి డాక్టర్ ఎం.బి. సువర్చల, ఎం.బి.ఎ. అధ్యాపకులు లెఫ్ట్ నెంట్ ఎం.డి.సలీం, వి.విజయ కుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

దోపిడీ తప్ప అభివృద్ధి లేదు : రమేష్‌బాబు

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ నియోజకవర్గం లో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేగా విజయం సాధించిన మండలి బుద్ధ ప్రసాద్ కుటుంబ సభ్యుల దోపిడి తప్ప అభివృద్ధి లేదని అవనిగడ్డ వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు విమర్శించారు. మంగళవారం పార్టీ కార్యాలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో గత పది నెలల నుంచి దాచుకో దోచుకో అనే చందంగానే పాలన సాగుతుందన్నారు నియోజకవర్గంలో ఇసుక బుసుక మద్యం పేదల బియ్యం దొడ్డిదారిన అమ్మకాలు చేసి పేదల సొమ్మును కూడా వదలకుండా ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ కుటుంబ సభ్యులు దోచుకుంటున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో నిధులు మంజూరు చేసిన నగదు తోనే ప్రస్తుతం అవనిగడ్డ కోడూరు రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ కుమారుడు అల్లుడు ఇద్దరూ కలిసి ఇష్టారాజ్యంగా అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు. తెర వెనక నుండి పెయిడ్ ఆర్టిస్టులతో ప్రెస్ మీట్‌లు పెట్టించి తన లాంటి గొప్ప వ్యక్తి ఎవరూ లేరు అనే విధంగా చెప్పించుకోవడం ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్కు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. రైతు సమస్యలు కూటమి ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర ప్రజలు రోడ్ల మీదకు వచ్చి కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సింహాద్రి వెంకటేశ్వరరావు, గుర్రం బసవయ్య, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, అవనిగడ్డ మాజీ సర్పంచ్ నలుకుర్తి పృథ్వీరాజు తదితరులు పాల్గొన్నారు.

ఈతకు వెళ్లి బాలుడు మృతి

ప్రజాశక్తి - నందిగామ : మునేటిలో ఈతకు వెళ్లి బాలుడు మృతి చెందిన ఘటన మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం... నందిగామ పట్టణం కుమ్మర బజార్‌లో నివాసం ఉంటున్న సాంబుల రామకృష్ణారెడ్డి కుమారుడు శివ సాయి కృష్ణారెడ్డి (13) నలుగురు స్నేహితులతో కలిసి నందిగామ మునేరు బ్రిడ్జి కింద స్నానానికి వెళ్లి లోతులో పడి మృతి చెందాడు. శివ సాయి మరియానివాస్ స్కూల్లో ఆరో తరగతి చదువుతున్నాడు. మంగళవారం ఉదయం స్కూల్‌కి వెళ్లి మధ్యాహ్నం నుంచి స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లినట్లు సమాచారం. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం నందిగామ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ప్రతిభ

ప్రజాశక్తి - మైలవరం : రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో ఓవరాల్ ఛాంపియన్‌గా జిల్లాను నిలప డంలో మైలవరం ఫిట్ జోన్ జిమ్ క్రీడాకారులు ప్రతిభ కనబరిచి పలు పథకాలు సాధించినట్లు ఫిట్ జోన్ జిమ్ నిర్వాహకులు బి వెంకటరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 11 నుంచి 13వ తేదీ వరకు గుడివాడలో రాష్ట్రస్థాయి పోటీలు జరిగాయని ఈ పోటీలలో గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించి ఓవరాల్ ఛాంపియన్గా నీ లిచారని పీత హేమ సంజన బంగారు పథకం తో పాటు రాష్ట్రస్థాయి స్ట్రాంగ్ ఉమెన్ గా నిలిచిందన్నారు. ఇతర విభాగాలలో ఎం కీర్తి (రజితం) నితిన్ కుమార్(కాంస్యం) కె.స్వర్ణకుమారి (బంగారు) కె.శశికళ (రజితం) మాస్టర్స్ విభాగంలో ఎం.శ్రీలక్ష్మి (రజితం) కె.వరలక్ష్మి (బంగారు) కె.చైతన్య (బంగారు) కె.ఈశ్వర్‌రావు (రజితం) పి.నరసింహారావు (కాంస్య) పథకాలు సాధించినట్లు ఆయన తెలిపారు. విజేతలను పవర్ లిఫ్టింగ్ రాష్ట్ర అధ్యక్షులు గంటా వెంకటేశ్వరరావు, జిల్లా సెక్రెటరీ వర్రీ మల్లేశ్వరరావు లు అభినందించినట్లు తెలిపారు.

నున్న హైస్కూలు బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విజయవాడ రూరల్ మండలం నున్న జిల్లా పరిషత్ హైస్కూల్ (జెడ్పీహెచ్‌ఎస్) విజయగాథలు, ప్రశంసలు, విజయాలు తెలిపే చైతన్యవంతమైన, బహుళ వర్ణాల బ్రోచర్‌ను జిల్లా పాఠశాల విద్యా అధికారి (డిఎస్‌ఇఒ) యువి సుబ్బారావు మంగళవారం ఆవిష్కరించారు. విద్యావేత్తలు, క్రీడలు, పాఠ్యేతర కార్యకలాపాల్లో పాఠశాల విశిష్టత, సమగ్ర విద్యార్థుల అభివృద్ధికి దాని నిబద్ధతను ప్రతిబిం భించేలా బ్రోచర్‌ను ముద్రిం చారు. నున్న హైస్కూల్లో 2025-26 విద్యా సంవత్స రంలో విద్యార్థుల నమో దును గణనీయంగా పెంచే లక్ష్యంతో చేపట్టిన 'బడి బాట' కార్యక్రమంలో భాగంగా, విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఆకర్షించేందుకు ప్రత్యేకంగా బ్రోచర్‌ను రూపొందించారు. విజయవాడలోని విజయవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డీఓ) ఆవరణలోని డిఎస్‌ఇఒ కార్యాలయంలో ఈ ఆవిష్కరించారు. డిఎస్‌ఇఒ యువి సుబ్బారావు మాట్లాడుతూ కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా విద్యార్థులను ఆకట్టుకునేందుకు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు చేస్తున్న కృషిని కొనియాడారు. జడ్‌పిహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయుడు వజ్రాల భూపాల్‌రెడ్డి, ప్రథమ సహాయకుడు సూరపనేని రవిప్రసాద్, స్టాఫ్ సెక్రటరీ పట్నాల నాగేశ్వరరావు, ఎస్ఎంసి చైర్మన్ జి.కుమార్ పాల్గొన్నారు.

మిత్ర హాస్పిటల్లో థులియం ఫైబర్ లేజర్ చికిత్స

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్న మిత్ర హాస్పిటల్ వైద్య బృందం తమ హాస్పిటల్లో మరో అత్యాధునిక సాంకేతిక సంపత్తిని అందుబాటులోకి తీసుకొచ్చింది. కిడ్నీల్లో రాళ్లను తొలగించేందుకు అత్యాధునిక థులియం ఫైబర్ లేజర్ చికిత్సలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సూర్యారావుపేటలో మిత్ర హాస్పిటల్లో మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో హాస్పిటల్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్, ఆండ్రాలజిస్ట్ డాక్టర్ సతీష్ మత్రివాడ మాట్లాడుతూ.. ప్రజలకు ప్రపంచ స్థాయి వైద్య సేవలందించడమే లక్ష్యంగా కషి చేస్తున్నామని, ఆ క్రమంలోనే థులియం ఫైబర్ లేజర్ చికిత్సలను అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ఈ అత్యాధునిక సాంకేతికత విభాగం ద్వారా మూత్రపిండాల్లోని రాళ్లను అత్యంత కచ్చితత్వంతో తొలగించవచ్చని అన్నారు. ఎటువంటి కోతలు, కుట్లు లేకుండా సూక్ష్మ పద్ధతి ద్వారా అత్యంత ప్రభావవంతంగా చికిత్స పూర్తవుతుందని, సంక్లిష్టమైన చికిత్సలను సైతం ఈ టెక్నాలజీ సరళతరం చేస్తుందని వివరించారు. చికిత్సాంతరం పేషెంట్ త్వరితగతిన కోలుకునే అవకాశం ఉంటుందని, చికిత్స చేసిన రోజు లేదా ఆ మరుసటి రోజునే పేషెంటును హాస్పిటల్ నుంచి డిశ్చార్జి చేయవచ్చని తెలిపారు. కిడ్నీ స్టోన్స్, ప్రోస్టేట్ చికిత్సల్లో గేమ్ చేంజర్ అని చెప్పదగిన టీఎఫ్ఎల్ చికిత్స ద్వారా సమీప కణజాలానికి ఎటువంటి నష్టం కలుగకుండా చికిత్సనందించవచ్చని, గట్టిగా ఉన్న పెద్దరాళ్లను సైతం ఈ చికిత్స ద్వారా సులభంగా తొలగించడం సాధ్యమవుతుందని వెల్లడించారు. చిన్నపిల్లల్లో మూత్రనాళ సమస్యలకు మిత్ర హాస్పిటల్లోని యూరాలజీ విభాగంలో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని డాక్టర్ సతీష్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కె.దుర్గా నాగరాజు, పీడియాట్రిక్ అండ్ నియోనేటల్ సర్జన్ డాక్టర్ కె.వి. రవికుమార్, అనస్థిషియాలజిస్ట్ డాక్టర్ పి. విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

వికాస్‌లో సైంటిఫిక్ అడ్వాన్స్‌మెంట్స్‌పై సదస్సు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విజయవాడ రూరల్ మండలం నున్నలోని వికాస్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో నమీబియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ కె వెంకటేశ్వర్లు కీలక సాంకేతికతలు ఆవిష్కరణలలో సైంటిఫిక్ అడ్వాన్స్‌మెంట్స్ - 2025 పై రెండు రోజుల జాతీయ సదస్సును మంగళవారం నాడు ప్రారంభించారు. వర్ధమాన ఇంజనీర్లు , పరిశోధకులకు వారి పనిని ప్రదర్శించడానికి, ఆలోచనలను మార్పిడి చేసుకోవడానికి, వాస్తవ ప్రపంచ సవాళ్లకు వినూత్న పరిష్కారాలను అన్వేషించడానికి డైనమిక్ ప్లాట్‌ఫారమ్‌ను అందించడం సదస్సు ప్రాథమిక లక్ష్యం. ఈ సదస్సులో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వివిధ సంస్థల నుండి 117 మంది విద్యార్థులు, పరిశోధనా పండితులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పరిశోధనా పండితులు, పరిశ్రమ నిపుణులు మొత్తం 177 పరిశోధనా పత్రాలు సమర్పించడం, విభిన్న శాస్త్ర, సాంకేతిక అంశాలను ప్రతిబింబించింది. ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు తన ప్రారంభోపన్యాసంలో, బహుళ రంగాలలో ప్రపంచ అభివృద్ధిని నడిపించడంలో సాంకేతికత కీలక పాత్రను ఎత్తిచూపారు. వికాస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్‌విఎస్ పరమేశ్వరరావు మాట్లాడుతూ ఎన్‌సిఎస్‌ఎకెటిఐ 2025 విశిష్టమైన జ్ఞాన-భాగస్వామ్య వేదికగా పనిచేస్తుందని, భాగస్వాములు తోటి ఆవిష్కర్తలతో కనెక్ట్ అయ్యేందుకు, భవిష్యత్తులో సాంకేతిక నిపుణులుగా అభివద్ధి చెందడానికి సహాయపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ నరెడ్ల నర్సిరెడ్డి, డైరెక్టర్ నరెడ్ల కీర్తి, కాన్ఫరెన్స్ కన్వీనర్ డాక్టర్ పవన్ సాయి, పలువురు అధ్యాపకులు, ప్రముఖులు పాల్గొన్నారు.

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

స్కూల్ భవనం ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ వసంత

శ్రీ రాకేష్ స్కూల్ నూతన భవనం ప్రారంభం

ప్రజాశక్తి - భవానీ పురం : విజయవాడ రూలరల్ మండలం వైఎస్ఆర్ కాలనీలో ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ శ్రీ రాకేష్ పబ్లిక్ స్కూల్ నూతన భవనాన్ని మంగళవారం ప్రారంభిం చారు. స్కూల్ నూతన బోర్డును ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో కృష్ణ విశ్వవిద్యాల యం రెక్టారైన మండవ బసవేశ్వరరావు మొదటి అంతస్తును ప్రారంభిం చిగా, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ మేనేజ్మెంట్ డిపార్ట్మెంట్ హెడ్ రామినేని శివరాం ప్రసాద్ ఆఫీసును ప్రారంభించారు. అనంతరం ప్రముఖ పర్యావరణ వెత్త అనుమోలు గాంధీ లాంగ్వేజ్ ల్యాబ్ ను, అమెరికాకు చెందిన వెల్త్ ఫర్ గో బ్యాంక్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ బోగవల్లి ఉదయ్ కిరణ్ రెండవ అంతస్థును ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఈ పేదలు ఉండే ప్రాంతంలో నేలకు రూ.600, రూ.700 ఫీజులతో ఇంత చక్కటి బిల్డింగ్లో మంచి విద్యను అందిస్తున్న మేనేజ్మెంట్‌ను అభినందించారు.

అంగన్వాడీల సమస్యలపై మంత్రికి వినతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో మంగళవారం రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ, గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణిని తెలుగునాడు అంగన్వాడీ డ్వాక్రా సాధికార సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత కలిశారు. ఈ సందర్భంగా అంగన్వాడీల సమస్యలు వివరించి వాటిని పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.

ర్యాంకర్లకు సన్మానాలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి, నియోజకవర్గ స్థాయి ఆల్‌టైమ్ రికార్డ్‌లతో దూసుకు పోతున్న 'లైఫ్ స్కిల్స్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్' విద్యార్థులను ఎంఎల్‌ఎ శ్రీరాం రాజగోపాల్ సత్కరించారు. కళాశాల యాజమాన్యం చైర్మన్ రంగాపురం నరసింహారావు, గౌరవ చైర్మన్ కొత్తమాసు మల్లికార్జునరావు, కళాశాల గౌరవ అధ్యక్షుడు తంగెళ్ళ వెంకటేశ్వర రాజు, ప్రెసిడెంట్ జల్లా తిరుపతిరావు, సెక్రటరీ కరెస్పాండెంట్ పెనుగొండ వెంకట రాజీవ్, జాయింట్ సెక్రటరీ వంగరి వెంకట లక్ష్మీ నారాయణరావు, పెనుగొండ వెంకట సతీష్ మరియు ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ జూటూరి వెంకటేశ్వర్లు (అబ్బులు), కొల్లా నాగ రమేష్ అభినందించారు.

జయశ్రీ కళాశాలలో విద్యార్థులకు ఆత్మీయ సన్మానం

పట్టణంలోని జేఆర్సి కళాశాలలో జేఆర్సి విద్యాసంస్థలలో ఇంటర్ ఫలితాలలో వివిధ గ్రూపులలో స్టేట్, టౌన్ మొదటి, ద్వితీయ, తృతీయ ర్యాంక్స్ సాధించిన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథి ఎమ్మెల్యే రాజగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఆర్సి పూర్వ విద్యార్థి టి.ధృతి స్పెయిన్‌లో నిర్వహించిన అంతర్జాతీయ ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ ఎక్స్ పో లో 2వ బహుమతి సాధించి 5వేల యూరోల క్యాష్ ప్రైజ్ సాధించిన సందర్భంగా ఎంఎల్ఎ సన్మానించారు. మరొక పూర్వ విద్యార్థిని కె.నాగిని 2024లో జరిగిన సిఎంఎ పరీక్షలలో ఆల్ ఇండియా 12వ ర్యాంక్, సిఎ ఇంటర్‌లో ఆల్ ఇండియా 45వ ర్యాంక్ సాధించడంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జేఆర్సి చైర్మన్ రంగాపురం నరసింహ రావు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ పెనుగొండ వెంకట రాజీవ్, జేఆర్సి ప్రిన్సిపాల్ అబ్బులు, వైస్ ప్రిన్సిపల్స్ కె రమేష్, లైఫ్ స్కిల్స్ వొకేషనల్ కాలేజీ ప్రిన్సిపాల్ టి వి రాజు, అమ్మాణి కాలేజీ ప్రిన్సిపాల్ సుధీర్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్ విజేతలకు అభినందన

ఈ నెల 12,13,14 తేదీల్లో గుడివాడ పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో కృష్ణా జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ 2025 పోటీలు జరిగాయి. పోటీల్లో జగ్గయ్యపేట పట్టణం చెరువు బజారునకు చెందిన ముద్దా శ్రీనివాసరావు, కొండమ్మ దంపతుల రెండో కుమార్తె తిరుపతమ్మ పవర్ లిఫ్టింగ్ జూనియర్ 63 కేజీల కేటగిరి విభాగంలో గోల్డ్ మెడల్, స్ట్రాంగ్ ఉమెన్ టైటిల్ కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా తిరుపతమ్మ మంగళవారం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ తిరుపతమ్మను శాలువాతో సత్కరించి, మెడల్స్‌తో అభినందించారు. పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ ఘంటా వెంకటేశ్వరరావు మాస్టర్ ఆధ్వర్యంలో జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో విజేతలైన ఎం.తిరుపతమ్మ, షేక్ ఇబ్రహీం, షేక్ అబ్దుల్ వాహబ్‌ను అభినందించారు.

ఇంటర్మీడియట్ విద్యార్థినిలకు ఎంఎల్‌ఎ అభినందన

2025 ఇంటర్మీడియట్ ఫలితాల్లో సాధారణ విద్యార్థులతో సత్ఫలితాలను సాధించిన జగ్గయ్యపేట జిల్లా పరిషత్ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు ఎంపీసీ గ్రూపులో 787 మార్కులు సాధించిన ప్రణిత, బైపీసీ గ్రూపులో 775 మార్కులు సాధించిన తేజశ్రీ, ఎంపీసీ గ్రూపులో 729 మార్కులు సాధించిన ఈ హేమశ్రీని ఎంఎల్‌ఎ శ్రీరామ్ రాజగోపాల్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి ఉపాధ్యాయులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫస్ట్ క్లాస్ సాధించిన విద్యార్థిని

వత్సవాయి : మండలం పెదమోదుగు పల్లి గ్రామానికి చెందిన తోటకూర శ్రావణి రాష్ట్రవ్యాప్తంగా విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ద్వితీయ సంవత్సరం ప్రథమ స్థానంలో విజయం సాధించింది. శ్రావణి ఒకటవ తరగతి నుంచి పదో తరగతి వరకు జగ్గయ్యపేట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ హై స్కూల్లో ప్రథమ స్థాయి మార్కులతోనే చదివింది. చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జూనియర్ కళాశాల నందు రెండు సంవత్సరాలు బైపిసి కోర్స్ తీసుకొని సత్తా చాటింది.974/1000 మార్కులు సాధించింది. ఆ కళాశాలలో ఫస్ట్ ర్యాంకు రావడంతో విద్యార్థులు ఉపాధ్యాయులు ఆమెను అభినందించారు. నిరుపేద కుటుంబాల పుట్టిన కష్టపడి చదవాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు యావని తెలిపారు. నీట్ కోచింగ్ తీసుకొని ఎంబిబిఎస్ సాధించాలనే లక్ష్యంతో ముందుకెళు తున్నట్లు విద్యార్థిని తెలిపింది.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.